సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
03 సెప్టెంబర్ 2017

మార్గదర్శి
మనసా స్మరామి



చైర్మన్‌తో ముఖాముఖి



విజయవాడలో హెల్మెట్ కంపల్సరీ చేశారు.హెల్మెట్ లేకుంటే తాటతీస్తారట పోలీసులు. కామెంట్ ప్లీజ్!

మంచిదేకదా. నిత్యం ద్విచక్రవాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై చనిపోతున్నారు. హెల్మెట్ పెట్టుకుంటే ప్రాణాపాయం నుంచి బయట పడొచ్చు. ఆ విషయం తెలిసి కూడా మనం నిబంధనలు పాటించకపోతే పోలీసులు చర్యలు తీసుకోక తప్పదు మరి. మన బాగుకోసం చెప్పినా మనం పాటించడం లేదంటే అది మన నిర్లక్ష్యానకి నిదర్శ నం. మన నిర్లక్ష్యం ఖరీదు మన నిండుప్రాణాలని గుర్తుంచు కొని పోలీసులకు సహకరిద్దాం. లేదంటే పోయేది మన ప్రాణాలే మరి. విజయవాడలో ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను కచ్చితంగా ధరించాల్సిందేనని పోలీసులు హుకుం జారీ చేశారు. హెల్మెట్ లేకుండా మొదటిసారి దొరికితే 100 రూపాయల జరిమానా వేస్తారు. మళ్లీ మళ్లీ హెల్మెట్ లేకుండా దొరికితే, డ్రైవింగ్‌లైసెన్స్ కూడా రద్దవుతుంది. తస్మాత్ జాగ్రత్త.

అయోధ్యలో రామాలయం నిర్మించాలంటూ ముస్లింల మార్చ్ నిర్వహించనున్నారట. ఎలా అర్థం చేసుకో వాలి?

మంచిగానే అర్థం చేసుకోవాలి వారి సహృదయతను. అయితే ఇక్కడ జరిగింది మాత్రం వేరు. అయోధ్యలో రామమందిరం నిర్మించాలని డిమాండ్ చేస్తూ లక్నో నుంచి అయోధ్య వరకు మార్చ్ నిర్వహిస్తామని ఆరెస్సెస్ అనుబంధ సంస్థ ముస్లిం రాష్ట్రీయ మంచ్ నిర్ణయించింది. ఈనెల 11న లక్నో నుంచి బయల్దేరి, 17వ తేదీకల్లా అయోధ్య చేరుకుంటారు. మార్చ్ ద్వారా జనాల్లో చైతన్యం తీసుకొస్తామని తెలిపారు. అయోధ్యలోని వివాదాస్పద స్థలంలో మసీదును నిర్మిస్తే, ప్రార్థనలు ఎలా చేయగలమని సంస్థ ప్రశ్నిస్తోంది. మరి వీరి నిర్ణయం దేశ వ్యాప్తంగా ముస్లిం సోదరులుఓకేచేస్తే అంతకన్నా శుభపరిణామం మరోటి ఉండదు.

మూడు నెలల్లో సమగ్ర భూ సర్వే పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. సాధ్యమంటారా?

డౌటే. మంచి సంకల్పంతో పట్టుదలగా చేస్తే సాధించలేనిది ఉండదు మరి. కాకపోతే దశాబ్దాలుగా అవకతవకలు చోటుచేసుకున్న అంశంపై అంత తేలిగ్గా సర్వే పూర్తి చేయడం అంతసులువు కాదు. సాధ్యాసాధ్యాలను పక్కన పెడితే... తెలంగాణలో పూర్తి స్థాయిలో భూ సర్వే నిర్వహించాలని ప్రభు త్వం తీసుకున్న నిర్ణయం మంచిది. అంతేకాదు రెండు దశల్లో భూ సర్వే నిర్వహించాలని, మొదటి దశలో వివాదం లేని భూములపై స్పష్టత ఇవ్వాలని, రెండో దశలో కోర్టు వివాదంలో ఉన్న భూములను గుర్తించాలని సర్కార్ నిర్ణయించింది. ఓ మంచి పని చేస్తున్నప్పుడు విజయం సాధిం చాలని కోరుకోవడం మన భాద్యత.

మూడు నిమిషాల్లో ఓ టీచర్ 40 చెంపదెబ్బలు కొట్టిందట. వీల్లెక్కడి ఉపాధ్యాయులు సార్?

విద్యార్థులను కొట్టకూడదని సుప్రీం కోర్టు స్పష్టం చేసినా టీచర్ల లో మార్పు రాకపోవడం శోచనీయం. కన్నవారికన్నా మిన్నగా చూసుకోవాల్సిన టీచర్లు ఇలా క్షణికావేశంతో విద్యార్థులను శిక్షించడం మంచిది కాదు. ఈ ఘటన ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జరిగింది. కేవలం హాజరు తీసుకుంటుంటే పలుకలేదని టీచర్‌కు అంతలా కోపం రావడం మాత్రం దురదృష్టకరం. గురువులు శాంతి స్వరూపులు. దైవ సమానులు. వాళ్లే విచక్షణ మరిచి పోవడం మాత్రం గర్హనీయం.

సరైన వైద్యం అందక చిన్నారులు మరణిస్తే ఆ బాధ్యత ప్రభుత్వానిది కాదంటారా?

తల్లిదండ్రులతో పాటు ప్రభుత్వానిది కూడా బాధ్యతే. కాని ఈ మధ్య రాజకీయ నాయకులు ఎందుకో సహనం కోల్పో తున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ వ్యాఖ్యలు కలవర పాటుకు గురిచేస్తున్నాయి. నెల రోజుల వ్యవధిలో బాబా రాఘవ్‌దాస్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో 290 మంది చిన్నారులు మరణించడం చాలా బాధాకరం. చిన్నారులు కుటుంబాలు ఓదార్చేలా మాట్లాడాల్సిన పెద్దదిక్కైన ముఖ్యమంత్రే ఆలా మాట్లాడితే..వారి బాధను ఎవరు అర్థం చేసుకుంటారు. అంతేకాదు ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేటుగా ప్రాక్టీస్ చేస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులను గాలికి వదిలేస్తున్నారని ఓ మీడియా చానల్ స్టింగ్ ఆపరేషన్ చేయడంపైనా యోగి మండిపట్టారు. అది మరీ విడ్డూరం. ఆస్పత్రి దుస్థితికి కారణాలను వెలుగులోకి తెచ్చిన వారిని అభినందించి, ఆస్పత్రి బాగు కోసం పాటుపడాలి కాని ఇలా వ్యాఖ్యానించడం సరైంది కాదు.

అర్జున అవార్డు గ్రహీత ఆర్చర్ జ్యోతి సురేఖకు ఇంటి స్థలం, కోటిరూపాయల నగదు..సార్ కామెంట్ ప్లీజ్ !

క్రీడాకారులను ప్రోత్సహిస్తే ఎవరు తప్పుపట్టరు. కాని అవార్డు తెచ్చుకున్న తర్వాత ఇంటిస్థలాలు, నగదు ఇవ్వడం కాదు ప్రభుత్వం చేయాల్సింది. వారు క్రీడల్లో రాణించడానికి ప్రాథమిక స్థాయి నుంచే ప్రోత్సాహం ఇవ్వాలి. ఆర్థిక స్థోమత లేక ఎందరో బడుగుబలహీన వర్గాల క్రీడాకారులు మరుగున పడపోతున్నా రు. అలాంటి వారిని గుర్తించి ప్రోత్సహించాలి. కాస్తో కూస్తో ఆర్థిక పరిస్థితి బాగున్న వాళ్లే క్రీడల్లో రాణిస్తున్నారన్న సంగతి ప్రభుత్వాలు తెలుసుకోవాలి, అలాంటి వారికి పాలకులు ఆర్థిక సాయం చేయడం కంటే పేద క్రీడాకారులకు చేయడం చాలా మంచిది. అంతేకాదు స్కేటింగ్‌లో గిన్నీస్ రికార్డు సాధించిన జి.దేవిశ్రీ ప్రసాద్ కూడా సీఎం చంద్రబాబును 10 లక్షల రూపాయల నగదు ప్రోత్సాహకం ప్రకటించారు.

పోకిరీల టీజింగ్ భరించలేక రైలునుంచి దూకిన యువతి.. ఇంకెన్నాళ్లుసార్ ఈ ఆగడాలు?

మనం మారనంత వరకు. ప్రతిదానికి ప్రభుత్వాన్ని అధికారులను తప్పుబట్టడం మనకు బాగా ఆలవాటై పోయింది. ఈ దారుణం ప్రకాశం జిల్లాలో మిలీనియం ఎక్స్‌ప్రెస్ రైలులో విజయవాడకు చెందిన యువతిని ఉత్త రాది వ్యక్తులు తీవ్ర వేధింపులకు గురిచేయడంతో అవమానం భరించలేక రైలు నుంచి దూకింది. పెళ్లి చూపులకోసం వెళు తున్న అమ్మాయికి ఇలాంటి దుస్థితిదాపురుంచడం బాధాకరం. కాని ఆ రైలు బోగీలో వీళ్లు తప్పవేరే ప్రయాణికులే లేరా? ప్రతిదీ మనకెందుకులే అనే మనస్థత్వాలు మారనంత వరకు ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి.

నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

మెయిల్ అడ్రస్

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

వీళ్లు మారరు

వీళ్లుమారరు..వీళ్లకు కంట్రవర్సీ, క్రైమ్ అంటే మస్తు క్రేజ్. అమ్మను తిట్టడం కూడా క్రియేటివిటి ఆయిపోయింది. అం టూ ఛీదరించుకున్నాడు మావాడు. చెప్పానుకదా గల్లీ నుం డి ఢిల్లీ వరకు ఏ అంశమైనా చర్చకు వచ్చే వేదిక చాయ్ కొట్టని. అందుకే అదంటే నాకు ఇష్టమని. ప్రతిరోజు మార్నింగ్ వాక్ ముగించుకుని అక్కడకు వచ్చి ఓ కప్పు అల్లం టీ లాగిస్తేగాని నాకు తృప్తి ఉండదు. ఎప్పటిలాగే ఈరోజు ఉదయాన్నే అక్కడకి వెళ్లా.. అంతకు ముందే అక్క డ కూర్చొని టీ తాగుతున్న మావాడు ఇలా దండకం చదవ డం మొదలెటాడు. ఆలా మాట్లాడడంతోనే ఈరోజు నాకు మూడిందనకున్నా. వాడు అలామాట్లాడితే వాడేదో మూడ్ ఆఫ్‌లో ఉన్నాడని అర్థం. అది నాకు అంటిస్తాడు. కాకపోతే వాడు మూడ్ ఆఫ్‌చేసుకున్నాడంటే అదిసమాజానికి సంబం ధిం చిన అంశం అయి ఉంటుంది. అదిమాత్రం పక్కా. అందుకే వాడు ఎంత చిరాకు పడ్డావాన్ని సముదాయించి, శాంతింప జేసేందుకే ప్రయత్నిస్తా. తప్పదు కదా స్నేహ ధర్మం. ఏంటి అంతగా చిరాకు పడిపోతున్నావు. ఏమైంది అన్నా....ఏం నీకు తెలీదా? ఏ ఛానెల్ చూసినా అదే గొడవ. ప్రతివాడు తనకు తోసినట్లు వ్యాఖ్యానాలు చేసేవాడే.. అయినా నాకు తెలియక అడుగుతాను కాంట్రవర్సీ అయితే తప మన జనాలకు మంచీ చెడు ఏదీ పట్టదా? అన్నాడు మావాడు. ఇంతకు ఏవిషయం అని మళ్లీ అడిగా.. ఇంకేముంది మొన్న రిలీజ్ అయిన అర్జున్ రెడ్డి సినిమా గురించి అన్నాడు. నాకు కాస్త చిరాకేసింది. నువ్వు చూశావా అని అడిగా మావాడిని.. లేదు అన్నాడు. మరి నీకెం దుకు ఆ గొడవ అన్నాను కాస్త సీరియస్ గానే.. నా బాధ సినిమా గురించి కాదు. అసలు అది తీసేవాళ్ల ఇష్టం. చూసే వాళ్ల ఇష్టం నాకెందుకు అన్నాడు మావాడు. మరి ఇంక సమస్యేంటి అన్నా..అసలు ఆ సినిమాలో ఏముందో చూడ కుండానే లిప్ లాక్ కిస్ బొమ్మతో మొదలైన గొడవ.. ఇంకా కొనసాగుతూనే ఉంది. అసలు సినిమా మంచిదా కాదా అని నిర్ణయిం చడానికి ఇదీ అని కొలబద్ద ఉందా? లేదు కదా? ఎవరి ఇష్టిం వాళ్లది. కేవలం కాంట్రవర్సీ చేసి, ఎప్పు డు సినిమా చూడని వాళ్లు సైతం అందులో ఏముందో చూడాలని ఆరాట పడేలా చేస్తున్నారు. అందుకే జనం థియేటర్లకు ఎగబడడంతో సినిమా కలెక్షన్లు పెరిగిపో యాయి. సినిమా బాగోలేకున్నా జనం చూస్తున్నారంటావా? అన్నా నేనే మధ్యలో కలుగ జేసుకుని. అని నేను అనడం లేదు. కాంట్రవర్సీ గురించి మాట్లాడుతున్నా. అమ్మను తిట్టడం కూడా క్రియేటివిటి అన్నట్లు సినిమావాళ్లు మాట్లాడడం చూస్తుంటేనే బాదేస్తుంది. ఇంతెందుకు ప్రస్తుతం ఆ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్. కొందరు ఈ సినిమా అద్భుతంగా ఉందని అంటుంటే.. మరికొందరు అసభ్యకర సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయంటూ విమర్శి స్తున్నారు. ఇంతెందుకు ఈ సినిమా గురించి జరిగిన రచ్చ మరే సినిమా గురించి జరగలేదంటే అతిశయోక్తి కాదు. సినిమా టీజర్‌లో విజయ్ మహిళల గురించి తప్పుగా మాట్లాడిన డైలాగ్ ఒకటుందట. దానిని సినిమాలో కత్తిరించినా ఇటీవల జరిగిన ప్రచార కార్యక్రమంలో హీరో ఆ డెలాగ్ పలికాడట. హీరో విజయ్ చేసిన కామెంట్లు పెను దుమారాన్నే రేపాయి. ఒకటి రెండు సినిమాలకే ఇలా అసభ్యకరంగా మాట్లాడటమేంటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యాంకర్ అనసూయ అర్జున్ రెడ్డి టీం ను సోషల్ మీడియాలో కడగేసింది. ఇన్ని లక్షల మంది ఈ సినిమాను ప్రశంసించడం గొప్ప అంటూనే అర్జున్‌రెడ్డి ప్రీరిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ చేసిన కామెంట్ల ను తప్పు పట్టింది. అర్జున్‌రెడ్డి సినిమాకు సంబంధించి అం తా బాగానే ఉంది కానీ అమ్మను తిట్టడం కూడా ఓకేనా? ఇదొక ప్రయోగమంటున్నారు కరెక్టే.. కానీ ఇలా చెయ్యొచ్చని ఎలా అనుకుంటారు? నేను దీన్ని ఇష్యూ చెయ్యాలను కోలేదు. కానీ మాట్లాడకుండా మాత్రం ఉండలేకపోతున్నాను. ఇది చాలా చీప్‌గా ఉంది అంటూ వరుస ట్వీట్లతో హడలెత్తించింది. నటి, వ్యాఖ్యాత అనసూయ భరద్వాజ్ ట్విటర్ ద్వారా స్పందించడం మరో కాంట్రవర్సీ. దాని మీద చర్చోపర్చలు.. ఈ గొట్టాళ్లోళ్లు ఆమెను లైవ్‌లో తీసుకుని దాని మీద మరో రచ్చ. ముద్దు సీన్‌తో మొదలైన రచ్చ ఇం కా నడుస్తూనే ఉంది. అసలు సినిమాలో ఏముందో తెలీదు కాని ఈ రచ్చల వల్ల మూవీకి ఓ మోస్తరు హైప్ వచ్చింది. ఇదంతా ఇలా ఉంటే మహిళా సంఘాలైతే ఏకంగా థియేటర్ల వద్దకే వెళ్లి, సినిమాను చూడవద్దంటూ అడ్డుకుంటున్నాయి. దీనికి స్పందించిన డైరెక్టర్ ఇలాగైతే తెలుగులో సినిమాలు తీయనంటున్నాడు. ఆయన తెలుగు ప్రేక్షకులపై అలిగాడో..లేక వారికి వార్నింగ్ ఇచ్చారో



సెటైర్

అర్థం కావట్లేదు. దర్శకుడు సందీప్ రెడ్డి మాట్లాడుతూ, సినిమాను మహిళా సంఘాలు ఎందుకు అడ్డుకుంటున్నాయో తనకు అర్థం కావడం లేదని అన్నాడు. ఇకపై కూడా ఇలాగే జరిగితే తాను ఏమీ చేయలేనని హిందీ, భోజ్‌పురి, కన్నడ భాషల్లో సిని మాలు తీసుకుంటానని చెప్పాడు. అక్కడ కూడా అడ్డుకుం టే, హాలీవుడ్‌కు వెళ్లిపోతానన్నాడు. అంటే వాళ్లు ఎలా తీసినా అన్నీ మూసుకునిచూడాలని అర్థమా? ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛలేదా? అందులో డబ్బులు తగలేసి చూసిన సినిమా బాగుందో లేదో చెప్పడం తప్పేనా? మహి ళలకు నచ్చలేదు ఆందోళనలు చేస్తున్నాయి. దానికి వివరణ ఇచ్చుకోవాల్సిందిపోయి.. నేను తీయనను చెప్పడం కాంట్ర వర్సీ చేయడం కాదా? గతంలో రాంగోపాల్ వర్మ సినిమా టైటిల్ తోనే కాంట్రవర్సీ స్టార్ట్ చేసి, ఆ కాంట్రవర్సీతోనే మంచి పబ్లిసిటీ పొందేవాడు. ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే.. కాంట్రవర్సీనే ప్రచారానికి దివ్య ఔషదంలా మారిందా అనిపిస్తుంది అన్నాడు మావాడు ఉపన్యాస ధోరణలో. అదంతా విన్ననాకు చిర్రెత్తింది. ఓరేయ్.. అందులో ఏమిలేకున్నా కాంట్రవర్సీ చేస్తే థియేటర్లకు వెళతారన్న జనం నాడి తెలిసి పోయింది. అలాగని అర్జున్‌రెడ్డి మూవీలో ఏమీ లేదనడం లేదు. ఉన్నా, లేకున్నా జనం వేలం వెర్రిగా వెళతారన్నది నా ఉద్దేశ్యం. కాబట్టి ఇక్కడ మూవి యూనిట్‌నో..లేక పోతే స్పందిస్తున్న యాంకర్‌నో..మహిళా సంఘాలనో తప్పు పట్టాల్సిన పనిలేదు. ప్రతిదానికి నీలా స్పందించి ఇద్దై పోయే జనాలనే తప్పు పట్టాలి, అయినా గతంలో పదోతరగతిలోనే ప్రేమ పాఠాలు నేర్పిన, ఐ లవ్ యూ టీచర్ అంటూ వచ్చిన సినిమా లప్పుడు ఏటుపోయారు వీళ్లంతా. మహిళా సంఘాలు.అప్పుడు ఇంత రచ్చ చేయలేదెందుకు? మిత్రమా ఏతా వాతాతేలేది ఏమిటంటే. ఈ మూవీకి కావాలనే కాంట్రవర్సీ సృష్టించి పైసాఖర్చులేకుండావందపైసల ప్రచారం పొందుతున్నారా అనిపిస్తోంది. జనం మారనంత వరకు ఇలానే జరుగుద్ది. అం టూ తేల్చేసా..మావాడు అంతేనంటావా? అన్నాడు. నా వరకు అంతే అన్నా. అందుకే కదా నేను మొదట మొత్తుకుంది వీళ్లు మారరని అంటున్నది. అంటూ తనను తను సమర్థించుకున్నాడు.అప్పుడు అనిపించింది నిజమే వాళ్లే కాదు మావాడి లాంటి వారుకూడా మారరు అని మనసులోనే అనుకుంటా ఇంటిదారిపట్టా!

మనకున్నదానితో సంతోషించడంఉత్తమమే... కానీ మనకున్న జ్ఞానం చాలని అనుకోవటం అతి పెద్ద అజ్ఞానం - సర్వేపల్లి

నవ కవిత్వం...

గురువు

జాలి దయ పౌరుషం
భయం భక్తి గౌరవాలను
పసి మనసులలో బీజంలా వేసి
పసిమొగ్గలను పరిమళించేలా
దైవపూజకు నోచుకునేలా
తర్ఫీదు ఇచ్చే మార్గదర్శి గురువు!
పసి మెదడులకు అజ్ఞానం తొలగించి
జ్ఞానాన్ని మెదడుకు మేతతో ప్రసాదించి
పసి హృదయాలను ఉత్తేజపరిచే
కథానాయకుడు గురువు!
చీకటి కమ్ముకున్న కుటుంబాల్లో
వెలుగులు నింపడానికి నిరంతరం
శిష్యుడు ఎదుగుదలకు శ్రమించే
కర్షకుడు గురువు!
గురువు సంధించిన అస్త్రం విద్య
అస్త్రం నక్షత్రాలను ఈనుతోంది
అమావాస్య కమ్ముకున్న ఆకాశాన్ని
పున్నమి వెన్నెల బంగారు వెలుగవ్వాలని
దేశ ఖ్యాతి నలుదిశలా వినిపించేలా
దేశ పౌరులను తీర్చిదిద్దే నిస్వార్థపరుడు
గురువు! గురువు!! గురువు!!!

- కుంచె చింతాలక్ష్మీనారాయణ!
9908830477

రన్నింగ్ వాయిస్

నిజంగా మధురమే

మాతృభాష నిజంగా మధురమే. అమ్మఅమ్మే. అమ్మ భాష అమ్మ భాషే.. సార్ సండే కవర్ స్టోరీ అతి మధురమైంది అమ్మభాష.చాలా బాగుంది. మన తెలుగు భాష పరిస్థితులను చాలా చక్కగా వివరించారు. పాశ్చాత్య మోజులో మమ్మీ డాడీ చదువుల వైపు కొట్టుకుపోతున్న తీరు బాధాకరం..

....రామరాజు,నల్లగొండ

నిజంగా మనం మూర్ఖులమే.

సార్ మనం మూర్ఖులం అంటూ మీరు అందించిన సెటైర్ బాగుంది. క్రిమినల్ కేసుల్లో బాబాలు దోషులు అవుతున్నా మనం వారిని గుడ్డిగా నమ్మడం,వారికి మద్దతుగా ఆందోళనలు, ఆస్తుల విధ్వంసాలు మన మూర్ఖత్వానికి అద్దం పడుతున్నాయి.

....శ్రీకాంత్, కర్నూలు

నిజం చెప్పారు

కూనిరాగాలులో రెడ్డిగారు జీవిత సత్యం చెప్పారు. మనిషి నిత్య చైతన్య శీలి. జరిగిన దాని గురించి చింతిస్తూ కూర్చుంటే జీవితం ముందుకు సాగదు. రేపటికోసం శోధన సాగించక తప్పదన్న జీవితసత్యం వివరించారు.

..రామారావు, రాజమండ్రి

తెలుసుకుందాం..

తెలుసుకుందాం శీర్షికలో అందించిన రుణం ఎలా పొందాలనే స్టోరీ మాకు చాలావిషయాలు తెలుసుకునేలా చేసింది. నిజంగా రుణం ఎలా పొందొచ్చో తెలుసుకున్నాం. దన్యవాదాలు..

....రంగయ్య, టీచర్,నల్లగొండ

నిజంగా అలనాటి తారలు..

సార్ నిజంగా ఆలనాటి తారలు అందాల తారలే కాదు.. నటనలోను అందెవేసిన వాళ్లే. మనం మరిచి పోతున్న అలనాటి అందాల తారలు గురించి గుర్తు చేస్తున్నందుకు సూర్య దినపత్రిక యాజమాన్యానికి దన్యవాదాలు..

...దామోదర్, హైదరాబాద్

కథ బాగుంది

మూడు ముళ్లు..ఒక హృదయం కథ చాలాబాగుంది. సున్నితమైన అంశాన్ని టచ్‌చేస్తూ అందించిన కథనం నచ్చింది. రచయిత రాజారెడ్డిగారికి దన్యవాదాలు. ఇలాంటి కథలు ఇంకా అందించాలని కోరుకుం టున్నాము..

......శ్రీజిత, మెదక్

'కూని'రాగాలు

గడిచిపోయేది కాలం మాత్రమే..!
పదిలమయ్యేవి బాసలు మాత్రమే..!!

ధైర్యం నీకు నిజమైన మిత్రుడు..!
వైరం నీకు కనిపించని శత్రువు..!!

స్మృతిలో గతం తారసపడుతుంది..!
గతం మనిషిని వెంటాడుతుంటుంది..!!


ప్రయత్నం పోరాటంలో ఓ భాగం..!
పోరాటం జీవితంతో అనుసంధానం..!!

లాభన ష్టాలు బేరీజు అన్నిటికీ సరిపోవు..!
కష్టనష్టాలు జీవితకాలం కావురముండవు..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

ఫన్ చ్







నారు

అపజయాలు తప్పులు కావు... అవి భవిష్య విజయాలకు పాఠాలు - అబ్దుల్ కలాం

అక్షతల పరమార్థమేమిటి?





వివాహ శుభకార్యంలో జీలకర్ర, బెల్లం పెట్టే వేళ, మాంగల్యధారణ వేళ, వధూవరులపై ఆహుతులు అక్షతలు చల్లి ఆశీర్వదించడం మన హిందూ సంప్రదాయం. వివాహ శుభకార్యాల్లోనే కాదు, ప్రతి శుభకార్యంలోనూ పెద్దలు, పిన్నలకు అక్షతలు వేసి దీర్ఘాయుష్మాన్ భవ, చిరంజీవి భవ, సంతాన ప్రాప్తిరస్తు, ఆరోగ్య ప్రాప్తిరస్తు, సుఖజీవన ప్రాప్తిరస్తు అంటూ ఆశీర్వదిస్తారు. ఇక దైవసన్నిధిలో సరే సరి, పూజారైతే మంత్రాక్షతలతో అందరినీ దీవిస్తారు.

అక్షతలు అనే మాట నుంచి వచ్చిందే అక్షింతలు. క్షతం కానివి అక్షతలు. అంటే రోకలి పోటుకు విరగని, శ్రేష్ఠమైన బియ్యం అన్నమాట. అలాంటి బియ్యాన్ని పసువు లేక కుంకుమతో, నేతితో కలిపి అక్షతలు తయారు చేస్తారు. నవగ్రహాల్లో ఒక్కోగ్రహానికి ఒక్కో ధాన్యాన్ని దానవస్తువుగా పేర్కొంటారు. ఆ రకంగా నవగ్ర హాలలో చంద్రుడికి ప్రీతికరమైన దానవస్తువు బియ్యం. జ్యోతిషశాస్త్రం ప్రకారం చంద్రుడు మనస్సుకు అధినాయకుడు. మనిషి మనసు, బుద్ధి, గుణము, తల్లి, వ్యసనము ఇత్యాదులన్నీ చంద్రకారకాలే అని అన్నారు పెద్దలు. అందుకే మనిషి పై చంద్రుడి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఆ చంద్రుడికి సంకేతమైన బియ్యం కూడా మనిషి మన స్సుపై ప్రభావం చూపుతుంది. మనోధర్మాన్ని నియంత్రిస్తాయి.

శాస్త్రీయంగా చూస్తే, మనిషి దేహం ఓ విద్యుత్ కేంద్రం. విద్యుత్ సరఫరాల్లో హెచ్చుతగ్గులు సాధారణం. ఈ వ్యత్యాసాలు మనిషి మనస్సు మీద, ఆరోగ్యం మీద ప్రభావాన్ని చూపుతాయి. మనుషుల్లో తమో, రజో, సాత్త్వికాలనే త్రిగుణాలకూ కారకము. పెద్దలు వధూవరులపై అక్షతలు చల్లి ఆశీర్వదించే సమయంలో, దేహంలోని విద్యుత్తులో కొంత బాగం ఈ అక్షతలను తాకుతాయి. ఆశీస్సులు ఇచ్చే వాళ్ల నుంచి, పుచ్చుకొనే వాళ్ల కొంత విద్యుత్ బదిలీ అవుతుంది. ఈ కారణంగా అక్షతల ద్వారా పెద్దలలో ఉండే సాత్విక గుణం పిన్నలకు లభిస్తుందనేది మన నమ్మకం. పెద్దలు, విద్వాంసులు, గురువులు, తల్లి దండ్రులు, అత్తమామలు వివాహ సమయంలో, శుభకార్యాలలో మనకు అక్షతలు వేసి శిరస్సును తాకి ఆశీర్వదించడంలోని ఆంతర్యం, పరమార్థం ఇదే!

మరో సిద్ధాంతం ప్రకారం చూస్తే మనిషి దేహంలో విద్యుత్ కేంద్రాలు ఇరవై నాలుగు ఉంటాయట. వాటిలో ప్రధానమైనది శిరస్సు. ఇది విద్యుదుత్పత్తి కేంద్రమే కాదు. విద్యుత్ ప్రసార కేంద్రం కూడా. తలపై అక్షింతలు వేయడం ద్వారా వాటిలోని విద్యుత్‌ను గ్రహించి దేహానికి ప్రసారం చేస్తుంది శిరస్సు.అది సరే కాని! అక్షతలుగా ఉపయోగించే బియ్యానికి పసువు కుంకుమలు కలపడం ఎందుకు? ఆయుర్వేదం ప్రకారం, చర్మ సంబంధ రోగాల్ని అడ్డుకునే శక్తి పసువుకు ఉంది. పసువు నుంచి తయారయ్యే కుంకుమకూ ఈ శక్తి ఉంది. అక్షతలు వేసే వారికి ఎలాంటి రోగసమస్యలున్నా, పుచ్చుకొనే వాళ్ళకి అవి సోకకుండా ఈ పసువు కుంకుమలు నివారిస్తాయట. అంతేకాక పసువు కుంకుమలు శుభానికి సంకేతాలు కూడా. ఆధ్యాత్మి కంగా చెప్పాలంటే జీవుడికి సంకేతం బియ్యం.

భగవద్గీతలో..

అన్నాద్భవన్తి భూతాని అని మూడవ అధ్యాయంలో శ్రీకృష్ణ పరమాత్ముడు చెప్పాడు. జీవులు అన్నంచేత పుడతారట. ఈఅన్నం తయారీకి మనం ఉపయోగించే ధాన్యం బియ్యం. భగవంతునిపై అక్షతలు వేసి నమస్కరిం చడం అంటే, జీవుడు ఈ అన్నంలో పుట్టీ, తిరగి ఈ జీవుడిని భగవంతుడిలోకి చేర్చడమే. అక్షతలలో ఇంతటి పరమార్థం గోచరిస్తుంది. తెలుగులో ఈ అక్షతలని తలంబ్రాలు లేదా తలబ్రాలు అని కూడా అంటారు. తలను = తల యం దు పోయబడే, బ్రాలు = బియ్యం అని అర్థం.

పూర్వం వధువు ధాన్యలక్ష్మిగా చెప్పబడింది. ఈ తలంబ్రాల కార్యక్రమంలో బియ్యానికి ఒక ప్రత్యేకత ఉంది. ఓ వధువా! నీవు మా ఇంటికి వచ్చాక, మన ఇంట ధాన్యం ఇలా కుప్పతెప్పలుగా విరివిగా ఉండి, మన జీవనానికి ఆధా రభూతమైన ధాన్యంతో మనం నిత్య సంపదల వాళ్ళమై తులతూగుతూ ఉండాలి అనే భావానికి అనుగుణంగా ఈ తలం బ్రాల కార్యక్రమం సాగుతుంది.

వరుడు, వధువు శిరస్సులపై తలంబ్రాలు పోసుకొనే దానికి ముందు, వరు డు ముందుగా వధువు చేతిని దర్భతో తుడిచి, దోసిలిలో రెండు మార్లుగా బియ్యాన్ని వేసి, ఆ మీదట పాలని కొద్దిగా చల్లి తలంబ్రాలకి సిద్ధం చేస్తాడు. తలంబ్రాలు వేసాక వధువు ఇలా చెయ్యాలని ఒక పద్ధతి చెప్తుంది. ఈ కాలంలో పురోహితులే చేయిం చి పోయిస్తున్నారు. ఈ కన్య వంశాన్ని తరింపజేయుగాక పుణ్యం వృద్ధి చెందు గాక. శాంతి, పుష్టి, సంతోషం, అభివృద్ధి, విఘ్నాలు లేకపోవడం, ఆయురా రోగ్యాలు అన్నీ వీరికి కల్గుగాక! అని చదువుతూ అక్షతారోపణం (తలంబ్రాలు పోయించడం) చేయిస్తారు. ఈచేసిన వివాహకర్మ మొత్తం అక్షతము (నాశనము లేనిది) అగుగాక! అని దీని భావం. అక్షతలలో, తలంబ్రా ల లో ఇంతటి పరమార్థం గోచరిస్తుంది.

మన పూర్వీకులు ఈ వివాహ శుభకార్యాలలో, ఇతర శుభకా ర్యాలలో ఏర్పాటు చేసిన సంప్రదాయాల్లో, ఆచారాల్లో ఇంత గూఢార్థం ఉంది. వివాహ సమయంలో నవదంపతులు కలిసి జీవించి ఉండాలనీ, ఆదర్శ దంపతు లుగా మెలగాలనీ, వధూవరులపై ఆహుతులు అక్షంతలు చల్లి ఆశీర్వదిం చడమే అక్షతల కార్యక్రమంలోని అర్థం, పరమార్థం. దాన్ని తెలుసుకుని అందుకు అనుగుణంగా మెలగాలి.

రాశ్యాధిపతులు స్వభావం



మనం భచక్రంలో నక్షత్రయుత రాశి చక్రాన్ని గురించి తెలుసుకొన్నాం కదా. ఇప్పుడు రాశ్యాధిపతులు-వారి ఆకార, స్వభావ, కారకత్వాలను గురించి తెలుసు కొందాం.

మొట్టమొదటగా మేష, వృశ్చిక రాశులకు అధిపతి కుజుడు. తరువాత వృషభ తులా రాశులకు శుక్రుడు, మిధున కన్యలకు బుధుడు, కర్కాటక రాశికి చంద్రుడు, సింహరాశికి రవి, ధనుర్మీన రాశులకు గురువు, మకర కుంభాలకు శని అధిపతులుగా వున్నారు. చాయా గ్రహాలైన రాహుకేతువులకు రాశ్యాధిపత్యం ఇవ్వలేదు కనుక వారు ఏ రాశిలో వుంటే ఆ రాశి ఫలితాలను ఇస్తారు.

గ్రహ స్వరూపాలు : రవి చతుర్రసంగాను, చంద్రుడు స్థూలంగాను, కుజుడు చతుష్కోణంగాను, బుధ గురువులు గుండ్రంగానూ, శుక్రుడు ఖండంగాను, రాహు కేతువులు దీర్ఘస్వరూపులుగానూ వుంటారు.

జపా కుసుమ సంకాశం కాశ్య పేయం మహాద్యుతిం
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరం.

గ్రహరాజు రవి: మృగరాజు సింహం కనుక గ్రహ రాజైన రవికి సింహరాశికి ఆధిపత్యం ఇచ్చారు.

స్వభావం : న్యాయరక్షకుడైన ప్రభువు. ఈతని స్వరాశియగు సింహలగ్న జనితులు ధర్మం విషయంలో స్వపర భేదం లేకుండా ప్రవర్తిస్తారు. ఇతరులకు అపకారం కోరని మన్నుది, ఆత్మాభిమానం, బుద్ధిబలం కార్య నిర్వహణ శక్తి కలిగి వుంటారు. సూర్యా ఆత్మా జగతహ: అని వేద వాక్కు. ఆత్మ శక్తికి శరీర కాంతికి అధిపతి. ఆరోగ్యం భాస్కరాధిచ్చేత్ ఆరోగ్య పరిరక్షణకు, పెరుగుదల సక్రమంగా వుండటానికి యెన్నో అనారోగ్యాలకు సూర్యునిలోని లేత కిరణాలను (అల్ట్రా వైలెట్ రేస్) మేలు చేస్తున్నాయని వైద్యులు గుర్తించారు. సూర్యకాంతిని ప్రత్యేకమైన అద్దాల ద్వారా ప్రసరింపచేసి ఆరోగ్యాన్ని అందించే వైజ్ఞానిక ప్రక్రియ కలర్ థెరపీ. ఈ రాశి కారకత్వాలు కటువుగా ప్రవర్తించడం, ఇతరులు చెప్పిన విషయాలను కూలంకషంగా, సమన్వయాత్మకంగాను ఆలోచించి కొత్తదనంతో కూడిన ఆలోచన పొందటం రవి కారకత్వానికి సంబంధించినదే. అతి తీక్ష్ణస్వభావం, సహజ బలం, శివోపాసన, ధైర్యం, రాజాశ్రయం, సత్వగు ణం, యోగ్యత కలిగి వుంటారు. మిరియపుకారం ఇతని కారకత్వం. అర్క పత్రం (జిల్లేడు ఆకులు) ఇతనికి ప్రీతి. ఈ ఆకులు శిరసున భుజాల పైన పెట్టుకుని స్నానం చేస్తే చర్మవ్యాధులు రావు. రవి దోషపరిహారానికి గోధుమలు దానం చెప్తారు. ఇతనికి సంబంధించిన రత్నం కెంపు (రూబి). రవికి పర్యాయ పదాలు: హేళి, సూర్య, తపన, దినకరుడు, భాను, పూష, అరుణ, సహస్ర, కిరణ, భాస్కర, మార్తాండ, ఆదిత్య, మిహిర, తరణి, దినేశ, సవిత్స, సవిత, దివాకరుడు.

ఈ గ్రహం వల్ల కలిగే అనారోగ్యాలు కుడి కన్ను యందు దోషం, తీవ్రజ్వరం, గుండెజబ్బులు, జీర్ణకోశ వ్యాధులు, చర్మవ్యాదులు, ఎముకలు విరగడం, కుష్ఠ, అంతర్గత జ్వరం, మెదడుకు సంబంధించిన వ్యాధులు మొదలైనవి.

రవి ఆత్మకారకుడు. క్షత్రియ జాతి, ఇతనికి చెప్పబడిన లోహం బంగారం. దృష్టి ఊర్ధ్వ దృష్టి. పదవి రాజు. గ్రీష్మ ఋతువుకు అధిపతి. రంగు ఎరువు. ఇతని జన్మ నక్షత్రం విశాఖ.

తరువాత క్రమంలోని వాడు చంద్రుడు :

దధిశంఖ తుషారావం క్షీరోదార్ణవ సంభవం
నమామి శశినం సోమం శంభోర్మకుట భూషణం.

చంద్రుడు మెత్తని స్వభావంకల రాజు. మెత్తని వారిలో కొన్ని దుర్లక్షణాలు వుంటాయి.ఇతరులు చెప్పినది వినటం నిశ్చయాత్మకత లేకుండటం, చంచల స్వభావం కలిగి వుండటం మొదలైనవి.

చంద్రమా మనసో జాతహ. ఆత్మ శక్తికి సూర్యుడు కారకుడైతే మనోశక్తికి చంద్రుడు కారకుడు. భూమిపై గల ద్రవ పదార్థాలను ఆకర్షించినట్లే శరీరంలోని ద్రవ పదార్థాలను ఆకర్షిస్తాడు. మూడు సంవత్సరాల పరిశోధనలో అమావాస్య పౌర్ణమి రోజులలో ఎక్కువ నేరాలు జరుగుతున్నట్లు గుర్తించారు. ఆ రోజుల్లో సూర్య చంద్రులు కలిసిగాని 180 డిగ్రీల దూరంలో వుండటం కాని సంభవించి వీరిరువురి కాంతి ఏకీకృతమవుతుంది. దాని ద్వారా అంతర్గత భావాలు బహిర్గతమౌతాయి. (రాతిఉప్పు) లవణానికి తత్సంభందమైన శారీరక లావణ్యానికి ఇతడు అధిపతి అని జ్యోతిష్యం చెబుతోంది. లవంగానికి సంభందించిన లవణం నుండి పుట్టిందైన నేట్రంమూర్ హోమియోపతి ఔషధం మనోరోగాలను తగ్గిస్తుంది. ఇది వడదెబ్బనుండి కూడా కాపాడుతుంది. చంద్రుడు కర్కాటాక రాశికి అధిపతి. భచక్రంలో కర్కాటకం చతుర్థం. చతుర్థం తల్లి. కనుకనే తల్లిలో వుండే మమతానురాగాలు చంద్రునిలో వున్నాయి. కారకత్వాలు తల్లి, బుద్ధి, కీర్తి, సంపద, కళలు, హృదయం, పిరికితనం, స్థూలకాయం, ఓషధులు, లావ ణ్యం, పెరుగుయందిష్టం, వాతశ్లేష్మ మిశ్రమం మొదలైనవి. చంద్రునివల్ల వచ్చే అనారోగ్యాలు గుండె ఊపిరితిత్తులకు సంభం దించిన వ్యాధులు, ఎడమకంటిలో దోషం, కామెర్లు, అతినిద్ర, జడత్వం, రక్తహీ నత, రక్తం విష తుల్యం కావడం, నీటి వల్లవచ్చే వ్యాధులు, మూత్ర పిండాలలో ఆటంకం, మధుమేహం, అపెండిసైటిస్, స్తనాలకు సంభందించిన రోగాలు మొదలైనవి. చంద్రునికి పర్యాయ పదాలు సోమ, ఉడుపతి, గ్లో, మృగాంక, ఇందు, చంద్ర, నక్షత్రపతి, నిశాభర్త, శశి, శశాంక, నిధు, రజనీత, సీతాంశు, హిమాంశు, కళానిధి. విభావసు, సుధాకర, హిమకర. ఈ గ్రహ దోష పరిహారానికి ఉప్పు, బియ్యం దానాలు, రత్నాలలో ముత్యం (పేర్ల్) చెప్పబడింది. ఇతనిది తెలుపు రంగు, సామాన్య దృష్టి. సత్వగుణం. చెప్ప బడిన లోహం-కంచు. పదవి-రాణి. ఋతువు-వర్షరుతువు, చంద్రునికి సంభందించిన వృక్షం మోదుగ.

పుట్టిన తేదీ తెలియని పాఠకులు
1-249 సంఖ్యలలోపు ఒక సంఖ్యను, సందేహాలను
సెల్ నెంబరుకు తెలిపినట్లయితే, జవాబులను అందిస్తారు.

డా. వి.వి. రవి, వి. భానుమతి, శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ,
సెల్ నం. 95732 51184

వెండితెర గురువులు

గురు శిష్యుల సంబందం చాలా గౌరవ ప్రదమైంది. పవిత్రమైంది. నాటి గురుకులాల నుంచి నేటి రెసిడెన్సియల్స్ వరకు అదే రీతి కొన సాగుతోంది.. అక్కడక్కడా కొందరు గురువులు వృత్తి పరువు తీసి, కామాంధుల్లో, కర్కశుల్లా ప్రవర్తిస్తున్నా.. మొత్తానికి మాత్రం ఆబం దం అలానే ఉందనే చెప్పాలి.తప్పదు. కాకపోతే పాఠశాలకు టైంకు వచ్చామా, వెళ్లామా అనే సంస్కృతి కాస్త వెగటు పుట్టిస్తున్న మాట కాదనలేని సత్యం. ఇక పోతే సమాజాన్ని అధికంగా ప్రభావితం చేసే మాధ్యమాల్లో సినిమా పాత్ర ప్రధానమైనది. వెండితెరపైనా గురువు పాత్రలు రాణిస్తునే ఉన్నాయి. ఇక్కడా గురువల పరువు తీస్తున్న పాత్రలు ఉన్నాయి.కాని గురువు గౌరవాన్ని కాపాడే పాత్రలు ఉన్నా యి.
ఈ గురుపూత్సవ వేళ వెండితెరపై గురువు పాత్రల్లో రాణించిన కొందరు కథానాయికలు,నాయకులు గురించి ఓ సారి నెమరు వేసుకుందాం.



సిని ప్రపంచంలో గురు, శిష్యులు అనే సంప్రదాయానికి చాలా విలు వ ఉంది. సినిమా రంగంలోని ఆయా డిపార్టుమెంట్లలోకి ఎంట రైన వారు ఎవరో ఒకరి వద్ద శిష్యుడిగా జాయిన్ అయ్యి... గురువుని మించిన లేక గురువుతో పోటిగానే సినిమాలు తీస్తూంటారు. అలాగే ఈ గురు –శిష్య పవిత్రబంధం నేపథ్యంతో సాగిన ఏ సినిమా ను అయినా అన్నిరకాల ప్రేక్షక వర్గాలు ఆదరించా యి. ఆదరిస్తాయి కూడా. పవిత్రమైన గురుశిష్యుల బంధాన్ని ఆవిష్కరించే దిశగా ఎన్నో సినిమాలు వివిధ భాషల్లో వచ్చాయి. సినిమా అంతా గురుశిష్యుల బంధం మీదే నడవకపోయినా గురువు పాత్రలోనో, శిష్యుల పాత్రలోనో హీరో హీరోయిన్లు కనిపించి ఆ పాత్రల ఔచిత్యాన్ని ప్రేక్షకులకు తెలియజేయడం జరుగుతుంది. అల్లరిచిల్లరిగా తిరిగే ఆకతాయి విద్యార్థులను లక్ష్యంవైపు నడిపించే పాత్రల్లో సీనియర్ తారాగణం అద్భుత నటనను కనబరిచి ప్రేక్షకుల గుండెల్లో గురువులకు నిదర్శనంగా నిలిచిపోయింది. గురువు పాత్రలకు హీరోలే కాదు క్యారెక్టర్ ఆర్టిస్టులుగా పేరొందిన అనేకమంది నటీనటులతో పాటు హాస్య పాత్రలను పోషించే నటులు కూడా ప్రాణం పోశారు. కాంతారావు, గుమ్మడి, మిక్కిలి నేని వంటి సీనియర్ నటులతో పాటు అల్లు రామలింగయ్య, సూర్య కాంతం వంటివారు సైతం గురువు పాత్రలు చేసి శభాష్ అనిపించు కున్నవారే. ఎన్టీఆర్, ఎఎన్ఆర్, కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు వంటి అలనాటి అగ్రహీరోలందరూ గురువు పాత్రల్లో నటించి మెప్పించినవారే. అగ్రహీరోలు గురువు పాత్రలు వేస్తే హీరోయిన్లు శిష్యపాత్రలు వేయడం కామన్‌గా కనిపించేది. ఏన్నో ఏళ్లుగా టాలీవుడ్ వెండితెరపై గురుశిష్యుల బంధాన్ని ఎంతో భావోద్వేగంగా చిత్రీకరిస్తోంది.

ఏది నేర్చుకోవాలన్నా గురువు తప్పనిసరి. అలాంటి గురు వు కొన్నికొన్ని విషయాల్లో కఠినంగా వ్యవహరించొచ్చు కానీ అందరి జీవితాలను స్పృశిస్తారు. అందుకే తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువుకే దక్కింది. అలాంటి గురువులపై అభిమానాన్ని చాటుకునేందుకు శిష్యులు తహతహలాడు తుంటారు. గురువు ద్రోణాచార్యుడి మీద అభిమానం కొద్దీ ఏకలవ్యుడు ఏకంగా తన బొటనవేలినే గురుదక్షిణగా ఇచ్చి తన ప్రేమాభిమానాల్ని చాటుకున్న విషయం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం.

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా తెలుగులో గురుశిష్యులు ఇతివృత్తంగా వచ్చిన సినిమాల్ని పరిశీలిద్దాం..

ఎన్టీఆర్ నటించిన 'బడిపంతులు' మంచి విజయాన్ని సాధించింది. ఆయన హీరోగా వెలుగొందుతున్న తరుణంలో 'బడిపంతులు' సినిమాను ఒప్పుకోవ డమంటే చిన్న విషయం కాదు. ఏ హీరో అయినా యువ గురువు పాత్ర చేయడానికి సై అంటారు కానీ వృద్ధ బడిపంతులు పాత్ర చేయడానికి సై అన్న ఎన్టీఆర్ నిజం గా గ్రేట్. ఎందుకంటే ఆయన దృష్టిలో నటుడంటే ఏ పాత్రనైనా చేసి మెప్పించగలగాలి. ఆయన గట్స్‌కి అభినందనలు చెప్పాలి. వాటిని అధిగమించలేని తరుణంలో శిష్యులు ఆయనకు అందించే తోడ్పా టును ఈ చిత్రంలో హృద్యంగా చిత్రీకరించారు. 'భారతమాతకు జేజేలు..' అన్న పాట ఈ నాటికీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వినిపించడం 'బడిపంతులు' చిత్రాన్ని అజరామంగా నిలిపింది.

ఇక ఎన్టీఆర్ నటించిన మరో చిత్రం 'విశ్వరూపం' కూడా గురుశిష్యుల బంధాన్ని మరింత బలంగా ఆవిష్కరించింది. ఈ సినిమాలో విద్యార్థులకు ప్రాణమైన మాష్టారిని విలన్లు పొట్టన పెట్టుకుంటే వారి ఆట కట్టించడానికి మరో రౌడీ ఎన్టీఆర్‌ని విద్యార్థులు తీసుకువస్తారు. కానీ ఎన్టీఆర్ ఆత్మ రౌడీ పాత్రలో ప్రవేశించి సినిమా అంతా ఆసక్తికరంగా నడిపిస్తుంది. 'నూటికో కోటికో ఒక్కరు... ఎప్పుడో ఎక్కడో వుడతారు. మాదేవుడు మీరే మాష్టారు' అనే పాట ఇప్పటికీ రోమాంచితం చేస్తుంది.



గురువు పాత్రలో నటించే మరో సిన్సియర్ నటుడు కృష్ణంరాజు. ఈయన సినిమాల్లో కూడా గురుశిష్యుల బంధమే ఎక్కువగా కనిపించేది. జులాయిలా



తిరిగే విద్యార్థులను సరైన దారిలో పెట్టే పాత్రలో కృష్ణంరాజు 'అగ్గిరాజు' సినిమాలో మంచి మార్కులు కొట్టేశాడు. గురువు పాత్రలో సైతం 'రెబల్‌స్టార్'గా కృష్ణంరాజు చాలా సీరియస్‌గా నటించాడు. ప్రేక్షకులు అభిమాన్నాని దోచు కున్నారు.

చిరంజీవి 'మాస్టర్' సినిమా ద్వారా చాలా పవర్‌ఫుల్ పాత్రతో ఆకట్టుకున్నాడు. 'మాస్టారూ... మాస్టారూ.. మాంచి లెక్చరు ఇచ్చారు' అనే పాటను స్వయంగా పాడి ప్రేక్షకులను ఆకట్టకున్నారు. స్టూడెంట్ పాత్రధారి అయిన సాక్షి శివానంద్ మాస్టారిని ప్రేమలోకి దించే సన్నివేశాలు ఈనాటి ట్రెండ్‌కి తగ్గట్లుగా వున్నాయి. అయినప్పటికీ చిరంజీవి హుందాతనం మాస్టారి పాత్రను బాగా ఎలివేట్ చేసింది. అల్లరి మూకల స్టూడెంట్ నాయకులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దడంలో మాస్టర్ పాత్ర ఆద్యంతం అలరించింది.


వెంకటేష్ కూడా తన కెరీర్ స్పీడ్ అందుకుంటున్న సమయంలోనే 'సుందం కాండ' సినిమాలో లెక్చరర్ పాత్ర ధరించి మంచి మార్కులే కొట్టేశాడు. స్టూడెం ట్ ప్రేమను తప్పని చెబుతూనే ఆమెకు జబ్బుని తెలిసి విలపించే మాస్టర్ పాత్ర ప్రేక్షకుల్ని కంట తడి పెట్టిస్తుంది. మాస్టర్, సుందరకాండ చిత్రాల్లో హీరో పాత్ర లకు ముందే పెళ్లి జరిగిపోవడం పాత్రల ఔన్నత్యాన్ని పెంచాయి. అయితే ఈ సినిమాలో ఒకానొక దశలో తమ గురువుగారైన మూలశంక మాష్టారికి దండేసి దండం పెట్టేస్తాయి స్టూడెంట్ వర్గాలు. పాపం తాను చావకుండానే పాడె కట్టేసి న స్టూడెంట్లను చూసి తల్లడిల్లి పోతాడు పాపం గురువుగారు.

'ప్రతిఘటన' సినిమాలో విద్యార్థులు కొందరు నగ్న చిత్రం బోర్డుపై వేస్తే దానిపై విజయశాంతి వేటూరి వారి పాటతో వారిలో సిగ్గును, జ్ఞానాన్ని కలిగిస్తుంది. అలాంటి సన్నివేశాలు మచ్చుకైనా కనిపించని నేటి సినిమాల్లో సుమన్‌శెట్టి ఎం తో ఆశగా షకీలా టీచర్ వైపు చూడడం 'జయం' సినిమాలో కుర్రకారుని పిచ్చె క్కించింది. ఇలాంటి సినిమాలు చూసి విద్యార్థులు అలా చేస్తున్నారని జనాలు మండిపడుతుంటే బయట జరుగుతున్న వాటినే సినిమాల్లో పెడుతున్నామని సినీరంగ ప్రముఖులు చెబుతున్నారు. నేడు నిజజీవితంలో కీచకుల్లా మారిపోతున్న గురువులున్నారు. కామ, ప్రేమావేశాలతో ఎంతకైనా తెగిస్తున్న విద్యార్థులూ కనిపిస్తున్నారు. రాను రాను గురుశిష్యుల బంధం సినిమాల్లో మాదిరి ఒరే... ఒరే... అనుకునే స్థాయికి దిగజారిపోవడం బాధాకరమే. అది తాత్కాలికమే అనిభావించాలి.


స్వర్గీయ టి.కృష్ణ దర్శకత్వం వహించిన రేపటి పౌరులు' చిత్రంలో విజయ శాంతి సామాజిక స్పృహ ఉన్న టీచర్‌గా చాలా చక్కగా నటించారు. అయితే ఇలాంటి సినిమాలు మరిన్ని రావాల్సిన అవసరం ఎంతైనా వుంది. గురువు ను వెండితెరపై బంగారు కొండగా చూపించాల్సిన అవసరం ఉంది. అంతేకానీ అర్థం పర మార్థం లేని, గురుస్థాయిని దిగజార్చే సినిమాలు ఇక ముందైనా మానుకుంటేనే మాస్టారి ప్రతిభ వెండితెరపై కూడా విరాజిల్లుతుంది.

రాజేంద్రప్రసాద్ హీరోగా వచ్చిన ఓనమాలు' చిత్రం కూడా గురువుగా గురుతర బాధ్యతలను బోధిస్తుంది. నారాయణరావు (రాజేంద్రప్రసాద్) ఓ గ్రామంలో ఉపాధ్యాయుడు. పదవీవిరమణ తరవాత అమెరికాలోని కొడుకు దగ్గరకు వెళ్లిపోతాడు. ఆ దేశంలో ఉన్నా సొంత వూరుపైనే ఎప్పుడూ ధ్యాస. పదేళ్ల తరవాత తన వూరుకి వస్తాడు నారాయణరావు మాస్టారు. అక్కడి పరిస్థి తులను చూసి తల్లడిల్లిపోయి గురువుగా మార్పు కోసం తన వంతు బాధ్యత నిర్వహిస్తాడు.ఆ పాత్రలో హీరో రాజేంద్రప్రసాద్ రాణించారు.గురువు గౌర వాన్ని ఇనుమడింపచేశారు. ప్రస్తుతం సినిమాలోల కమెడియన్లచేత గురువు పాత్రవేయించి.హాస్యం పుట్టించే ధోరణి పెరుగుతుందేమో అనిపిస్తోంది.ఆ ధోరణిమారాలి. గురుశిష్యుల బంధాన్ని మరింత బ లోపేతం చేసే సినిమాలు భవిష్యత్తులో రావాలని ఆశిస్తూ.. అందిరికి టీచర్స్ డే శుభాకాంక్షలు.









తెలుసుకుందాం!

ఏ రోజు ఏ వ్రతం చేయాలి?



వారానికున్న ఏడురోజుల్లో ఒక్కొక్క రోజుకు ఒక్కొక్క విశిష్టత ఉంది. దాని ప్రకారం ఒక్కో దేవతకూ ఒక్కో రోజు ప్రీతికరమైనది. అందుకే ఏ రోజున ఏ దేవుడిని లేదా దేవతను పూజించాలో, మన జనన మరణాలపై ప్రభావం చూపే గ్రహాలను ప్రసన్నం చేసుకునేందుకు అనుకూలమైన రోజు ఏదో, వ్రతం ఏదో ముందుతరాలవారు చెప్పారు. మనమూ వారిని అనుసరిద్దాం! ఆ శుభఫలాలను అందుకుందాం! రోజుకో దేవతారాధనతో జీవితాలను సుగమం, శ్రేయోదా యకం చేసుకోవడం అత్యంత సులువు.

ఆదివారవ్రతం:

చర్మ, నేత్రవ్యాధుల నిర్మూలనకు, సంతానక్షేమానికి, వైవాహిక జీవిత అనుకూలతకు ఆదివారంనాడు సూర్యారాధన చేయాలి. అందుకోసం ఆదివా రంనాడు ఉపవాసం ఉండి, సూర్యారాధన లేదా సుబ్రహ్మణ్యేశ్వర ఆరాధనచేయడం ద్వారా సత్ఫలితాలను పొందవచ్చు. అయితే దీనిని ఒక వ్రతంలాగ ఆచరించాలి. ఈ వ్రతాన్ని శుక్లపక్ష ఆదివారంనాడు ఆరంభించి, ఆ సంవత్సరంలో వచ్చే అన్ని ఆదివారాలూ ఆచరించాలి. అలా ఆచరించలేనివారు కనీసం 12 వారాలైనా చేయాలి.

వ్రతవిధానం:

ఆదివారంనాడు ఉదయమే మేల్కొని తలారా స్నానం చేసి సూర్యునికి ఎదురుగా నిల్చుని సూర్యమంత్రాన్ని లేదా ఆదిత్యహృాఎదయాన్ని మూడుసార్లు చదవాలి. ఆపైన గంగాజలాన్ని, లేదా శుద్ధోదకాన్ని, ఎర్ర చందనాన్ని, దర్భలను సూర్య నారాయణుడికి సమర్పించుకోవాలి. ప్రతి ఆదివారమూ ఉపవాసం ఉంటే మంచిది. లేని పక్షంలో ఉద్యాపన చేసే రోజున మాత్రం తప్పనిసరిగా ఉపవాసం ఉండాలి. పగలు పూజానంతరం ఎవరైనా దంపతులకు భోజనం పెట్టి దక్షిణ తాంబూలాలు ఇవ్వాలి.

సోమవార వ్రతం:

అడగగానే వరాలనందించే బోళాశంకరుడిని, మనఃకారకుడు అయిన చంద్రుడిని ప్రసన్నం చేసుకునేందుకు సోమవార పూజ శ్రేష్ఠమైనది. శ్రావణ, వైశాఖ, కార్తీక, మార్గశిర మాసాల్లో శుక్లపక్ష సోమవారం నాడు ఈ పూజను ప్రారంభించాలి. 16 వారాలు లేదా కనీసం 5 వారాలపాటు ఈ వ్రతాచరణ చేయాలి.

వ్రతవిధానం:

చెరువు, నది, సముద్రం, కొలను లేదా బావి నీటిలో ఓం నమశ్శివాయఅని స్మరించుకుంటూ స్నానం చేయాలి. శివపార్వతుల అష్టోత్తరం, అర్ధనారీశ్వర స్తోత్రం చేస్తూ తెల్లటి పూవులు, శ్వేతగంధం, బియ్యంతో చేసిన పిండివంటలు, పంచామ వ్రతాలు, శ్వేతా క్షతలు, గంగాజలం, బిల్వపత్రాలతో పూజించాలి. ఈరోజు ఉపవాసం ఉంటే మంచిది. చంద్రగ్రహ ప్రతి కూల ప్రభావం తొలగేందుకు తెలుపు వస్త్రాలు, ముత్యం పొదిగిన వెండిఉంగరాన్ని ధరించాలి. పూజాసమ యంలో చంద్రాష్టోత్తరాన్ని పఠించాలి. చివరివారంలో దంపతులకు భోజనం పెట్టి, చందన తాంబూలాలతోపాటు పాలు, పెరుగు, తెలువురంగు వస్తువులను లేదా ఫలాలను దానం చేయాలి.

మంగళవారం:

ఆంజనేయుడి అనుగ్రహం పొందడానికి, శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆశీస్సులను అందుకోవడానికి, కుజగ్రహ సంబంధమైన దోషాలను తొలగించుకోవడానికి మంగళవార్రవతం ఆచరించాలి.

వ్రతవిధానం:

ఏ మాసంలోనైనా శుక్లపక్షంలో వచ్చే మంగళవారం ఈ పూజను ప్రారంభించాలి. కనీసం 21 వారాలపాటు చేయాలి. ఈ వ్రతాచరణ ద్వారా శత్రుజయం సిద్ధిస్తుంది. ఆరోగ్యం కుదుటపడుతుంది. రక్తపోటు తదితర రోగాలు, దీర్ఘవ్యాధులు, రుణబాధలు ఉపశమిస్తాయి. రాగిపాత్ర, ఎరుపు రంగు పూలు, ఎర్రటి వస్త్రాలు, కొబ్బరికాయలు ఈ పూజలో ఉపయోగించాలి. కుజగ్రహ దోష నిర్మూలనకోసం ఈ వ్రతాచరణ చేసేవారు కుజాష్టోత్తరం లేదా మూలమంత్రం పఠించాలి.

బుధవారవ్రతం:

స్థితికారకుడు, శిష్టరక్షకుడు అయిన శ్రీమహావిష్ణువు అనుగ్రహం పొందగోరే వారు, బుధగ్రహ వ్యతిరేక ఫలాల కారణంగా విద్య, ఉద్యోగ, వ్యాపారాలలో వెనుకబడుతున్నవారు ఈ వ్రతాచరణ చేయాలి.

వ్రతవిధానం: ఏ మాసంలోనైనా శుక్లపక్షంలో వచ్చే మొదటి బుధవారం నాడు ప్రారంభించి, 21 వారాలపాటు ఈ వ్రతాన్ని ఆచరించాలి. బుధవారం పూజచేసేవారు వంటకాలలో ఉప్పును ఉపయోగించకూడదు. ఆకుకూరలు, పచ్చ అరటిపండ్లు, పచ్చద్రాక్ష మొదలైన ఆకుపచ్చరంగులో ఉండే ఆహార పానీయాలను మాత్రమే సేవించాలి. పచ్చరంగు వస్త్రాలు, పచ్చరంగు కూరలు, పండ్లు, పచ్చరంగు వస్తువులు దానం చేయాలి. గోవులకు పచ్చగడ్డిని తినిపించడం శ్రేష్ఠం. ముడి పెసలతో చేసిన పదార్థాలను లేదా పిండివంటలను నివేదించి, ప్రసాదంగా స్వీకరించాలి.

గురువారవ్రతం:

మానసికప్రశాంతత, ఆధ్యాత్మిక ఉన్నతి, అపారజ్ఞానం, పాండిత్య అభివృాఎద్ధిని పొందాలనుకునేవారు గురువార వ్రతాచరణ చేయాలి. ఇందుకోసం దక్షిణామూర్తి, షిర్డిసాయి, రాఘవేంద్రస్వామి, దత్తాత్రేయుడు లేదా తమ గురువును ఆరాధించాలి. గురుగ్రహ వ్యతిరేక ఫలితాలైన విద్యాఉద్యోగ ప్రతికూలతలు, అవమానాలు, అవహేళనలనుంచి తప్పించుకోవాలనుకునేవారు గురువార వ్రతం చేయాలి.

వ్రతవిధానం:

ఏ నెలలోనైనా శుక్లపక్షంలోని మొదటి గురువారం నాడు ఆరంభించి కనీసం పదహారు వారాలు లేదా మూడేళ్లపాటు చేయాలి. స్నానానంతరం పసువు రంగు వస్త్రాలు, పసువు రంగు కంకణాన్ని ధరించి, కంచులోహ పాత్రలో పసువు అక్షతలను, పసువు పూవులను, పసువును, పసువు కలిపిన చందనాన్ని వినియోగించి సంబంధిత స్వామి అష్టోత్తరాలతో పూజించాలి. అనంతరం పసువు రంగు అరటి, మామిడి లేదా ఆ వర్ణంలో ఉండే ఇతర ఫలాలను నివేదించాలి. గురుగ్రహ అనుకూలతను పొందగోరేవారు గురుగ్రహ మూలమంత్రాన్ని జపించాలి. ఆహారంలో ఉప్పును వినియోగించకూడదు, ఒక పూట తప్పనిసరిగా ఉపవాసం ఉండి, స్వామికి నివేదించిన పదార్థాలను స్వీకరించాలి.

శుక్రవార వ్రతం:

దుర్గ, లక్ష్మి, సంతోషిమాత, గాయత్రి తదితర దేవతల అనుగ్రహాన్ని పొందడానికి, శుక్రగ్రహ వ్యతిరేక ఫలాలను తొలగించుకోవడానికి శుక్రవార పూజ శ్రేష్ఠమైనది.

వ్రతవిధానం:

ఈ పూజను శ్రావణమాసం లేదా ఏమాసంలోనైనా శుక్లపక్షంలో వచ్చే తొలి శుక్రవారంనాడు ఆరంభించి 16 వారాలపాటు చేయాలి. ప్రశాంతమైన, సుఖవంతమైన వైవాహిక జీవితాన్ని ప్రసాదించే ఆ చల్లనితల్లికి శ్రీసూక్త పారాయణ చేస్తూ, తెలుపు రంగు పూలు, తెల్లని చందనం, తెల్లని అక్షతలతో పూజ చేసి క్షీరాన్నం, చక్కెర నివేదన చేసి ప్రసాదాన్ని స్వీకరించాలి. శుక్రగ్రహ అనుకూలత కోరుకునేవారు మూలమంత్రాన్ని పఠించాలి.

శనివారవ్రతం:

వేంకటేశ్వరస్వామి అనుగ్రహం పొందగోరేవారు, శని, రాహు, కేతు గ్రహ సంబంధమైన వ్యతిరేక ఫలితాలు తొలగి ఆయా గ్రహాలకు సంబంధించిన అనుకూల ఫలితాలను కోరుకునేవారు శనివార వ్రతం చేయాలి.

వ్రతవిధానం:

శ్రావణమాసం లేదా పుష్యమాసంలో వచ్చే తొలి శనివారంనాడు ఈ వ్రతం ప్రారంభించి కనీసం 19 వారాలపాటు వ్రతాచరణ చేయాలి. వేంకటేశ్వర అష్టోత్తరం లేదా సహస్రనామ పూజ చేయాలి. గ్రహసంబంధమైన అనుకూలతను కోరుకునేవారు ఆముదం, నువ్వులనూనె, గేదెనెయ్యి కలిపి, నలుపు, ఎరుపు, నీలిరంగు ఒత్తులతో దీపారాధన చేయాలి. నీలం రంగు పూలతో పూజ చేయడం శ్రేయస్కరం. ఈ పూజకు మాత్రం ఉపవాసం తప్పనిసరి. పగలు అల్పాహారం తీసుకున్నా, రాత్ర పూర్తిగా పండ్లు, పాలతో సరిపెట్టుకోవాలి. ఆఖరివారం ఉద్యాపనగా నలుపురంగు వస్త్రాలు, పత్తి, ఇనుము, తైలం మొదలైనవి దానంగా ఇవ్వాలి

మీకు తెలుసా?

తిరుమల శ్రీవారి గర్భగుడిలో పిల్లి!

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లాలోని తిరుమల తిరుపతి పేరు వింటేనే భక్త జనం ఒళ్ళు పులకరిస్తుంది. భక్తి ఆవహిస్తుంది. శ్రీ మహావిష్ణువైన వేంకటేశ్వరుడైన ఆదిశేషుని ఏడు పడగలే, ఈ ఏడుకొండలు. కలి యుగంలో స్వామివారికి ఎంత విశిష్టత వుందో ఆయన నివసించిన ఏడుకొండలకి కూడా అంతే ప్రాము ఖ్యతవుంది.
ఈ ఏడు కొండల్లో ఒక్కో కొండకు ఒక్కో చరిత్ర వుంది. వైకుంటంలో అలిగివచ్చిన లక్ష్మి దేవిని వెతుక్కుంటూ వచ్చిన వెంకన్న ఏడు కొండలపై కొలువైవున్నాడని స్థలపురాణం. వైకుంటంలో నిత్యం శ్రీవారి చుట్టూ వుండే అనుచరులే నిత్యం భూలోకం వచ్చి ఏడుకొండలుగా మారాయని పురాణాలు చెబుతున్నాయి. నంది వృషభాద్రి అయ్యాడు. హనుమంతుడు అంజనాద్రిగా మారి స్వామిని సేవించుకొంటున్నాడు. స్వామి వారికి తొలిసారిగా తల నీలాలు సమర్పించిన నీల నీలాద్రి కొండగా మారింది. శ్రీహరి వాహనమైన గరుత్మంతుడు గరుడాద్రిగా మారాడు. పాలకడలిలో స్వామికి శేషుడైన ఆదిశేషుడు శేషాద్రిగా మారి స్వామి సేవ చేస్తున్నాడు. ఇక నారాయణాద్రి, వెంకటాద్రులు స్వామివారి రూపాలే. ఈ రెండు కొండలు జయవిజయములకు ప్రతి రూపాలు అంటారు. ఏడు కొండలు ఒకటి కాదు, వంద కాదు. ఏకంగా 150కోట్ల ఏళ్ల చరిత్రవుంది ఈ ఏడుకొం డలకి. ఇలాంటి ఈ పవిత్ర పుణ్యక్షేత్ర గిరుల్లో ఆ వెంకటేశ్వరస్వామి తిరుగుతున్నాడు అంటేతప్పక నమ్మాలి.
ఇంతటి పవిత్రమైన క్షేత్రంలో అది శ్రీ వారి గర్భగుడిలో.. ఎదురొస్తే శకునం అని భావించే పిల్లి అనుచానంగా నివసిస్తు వస్తోంది.
మాములుగా శ్రీ వారి ఆలయంబంగారు వాకిలి తలుపులు తెల్లవారు జాము న 3 గంటలకు సుప్ర భాత సేవ సమయంలో అర్చకులచే తెరువబడుతాయి. ఆ సమయంలో బంగారు వాకిలిలోపలికి అర్చకులు, జీయంగారు స్వామి, ఏకాంగి తో పాటుగా 'సన్నిధి గొల్ల' అనబడే ఒక యాదవుడూ మాత్రమే ప్రవేశిస్తారు. కాని అదే సమయంలో అశ్చర్య కరంగా ఒక దైవీకమైన పిల్లి క్రమం తప్పకుండా వీరితో పాటుగా బంగారు వాకిలిలో ప్రవేశిస్తుంది.
ఇది శ్రీ వారి లీల మాత్రమే గాని మరియొకటి కాదు. ఈ పిల్లి (లేకపిల్లులు)సుమారుగా 100 సంవత్సరముల నుండి శ్రీ వారి గర్భాలయంలో వున్నట్టు తెలుస్తోంది. మాములుగా రాత్రి శ్రీ వారి ఏకాంత సేవ సమయంలో తలుపులు మూసి వేస్తారు. ఆ సమయంలో బ్రహ్మాది దేవతలు శ్రీ వారిని అర్చిస్తారని ప్రతీతి.
ఆ సమయంలో గర్భాల యం ఎట్టి పరిస్థితుల్లోను లోపల ఎవ్వరు ఉండకుడదు. ఇది శ్రీవారి ఆలయంలో వస్తున్న సంప్రదాయం. ఆశ్చర్య కరంగా ఈ పిల్లి కూడా ఈ నిబంధనను క్రమం తప్పక పాటిస్తుందట. ఆ తర్వాత తిరిగి సుప్రభాత సమయంలో నే అర్చకులతో పాటు ఈ పిల్లి లోనికి ప్రవేశిస్తుంది.
పిల్లి శ్రీ వారికి నివేదించిన తర్వాత మాత్రమే ప్రసాదం స్వీకరిస్తుంది అది కూడా అర్చకులు పిల్లి చేసే సంజ్ఞలను గుర్తించి ప్రసాదాన్ని పిల్లి కోసం పెట్టినప్పుడు మాత్రమే అది స్వీకరిస్తుంది. అలాగే రాత్రి ఏకాంత సేవ సమయంలో శ్రీ వారికి నివేదించబడిన పాలు అర్చకులు ఇవ్వగా స్వీకరిస్తుంది.
శ్రీ వారికి నివేదించని ప్రసాదాన్ని ఇది స్వీకరించదు. ఇది ఆశ్చర్యకరమైన విషయం. మరొక విషయమేంటంటే ఈ పిల్లి ఆయుర్దాయం తీరిన వెంటనే ఆ స్థానంలో మరొక పిల్లి శ్రీ వారి కైంకర్యం చేయడానికి సిద్ధంగా వుంటుంది. ఈవిధంగా శ్రీ వారు మనుష్యులతో పాటు జంతువులను కుడా కటాక్షిస్తున్నారు!



అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్







షాలిని పాండే

తెలుగు .. తమిళం .. హిందీ .. ఇలా ఏ చిత్రపరిశ్రమకి వెళ్లినా అక్కడ గట్టిపోటీ ఉంటోంది. భాషపైనే భావ వ్యక్తీకరణ ఆధారపడి ఉంటుంది కనుక, నటీనటులకు అక్కడి భాషలు తెలిసి ఉంటే అవకాశాలను మరింత వేగంగా అందివుచ్చుకోవడానికి వీలవుతుంది. అందుకనే ఈ మధ్యకాలంలో చాలామంది కథానాయికలు తెలుగులో అవకాశం రావడమే ఆలస్యం .. తెలుగు భాషపై దృష్టి పెడుతున్నారు. 'ఫిదా' ద్వారా పరిచయమైన సాయిపల్లవి తెలంగాణ యాస నేర్చుకుని మరీ డబ్బింగ్ చెప్పేసింది .. నూటికి నూరు మార్కులు కొట్టేసింది. అలాగే ఇప్పుడు 'అర్జున్ రెడ్డి' సినిమా ద్వారా షాలిని పాండే కూడా ఈ సినిమా కోసం తెలుగు నేర్చేసుకుని, తన పాత్రకి తాను డబ్బింగ్ చెప్పేసింది. తెలుగు ప్రేక్షకుల మనసు కొల్లగొట్టేసింది..





మార్గదర్శి
మనసా స్మరామి

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఆయా సందర్భాల్లో టీచర్స్ డే నిర్వహించడం జరుగుతుంది. కారణం గురువుకున్న ఔన్నత్యం అంతటిది. మన దేశంలో మాత్రం సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం జరుపుకుంటున్నాం. సరిగ్గా నెలరోజుల తర్వాత అంటే అక్టోబర్ 5న వరల్డ్ టీచర్స్ డేను నిర్వహిస్తారు. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో.. అక్టోబర్ 5న వరల్డ్ టీచర్స్ డే పాటించాలని 1954లో తీర్మాణించింది. ఆ తీర్మాణం ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 100 దేశాలు ఆ రోజున వరల్డ్ టీచర్స్ డేను నిర్వహిస్తున్నాయి. ఇక మలేసియాలో హరిగురు పేరుతో మే 16న, ఇరాన్‌లో మే 2న, వియత్నాంలో నవంబర్ 20న, టర్కీలో నవంబర్ 24న, థాయ్‌లాండ్‌లో జనవరి 16న, హాంకాంగ్‌లో సెప్టెంబర్ 10న, అమెరికాలో మే నెలలో వచ్చే తొలి మంగళవారం టీచర్స్ డేను పాటిస్తారు. గురుపూజోత్సవంలో భాగంగా కొన్ని దేశాల్లో విద్యార్థులు గురువుల ఇండ్లకు వెళ్లి పుష్పగుచ్చాలిచ్చి గౌరవిస్తే..మన దేశంతో సహా మరి కొన్ని దేశాల్లో విద్యార్థులే టీచర్లుగా మారి పాఠాలు చెబుతారు. మన దేశంలో టీచర్స్ డే నేపథ్యం, అందుకు కారణమైన మహాగురు సర్వేపల్లి, అంతటి ఉన్నతుడైన గురువు గురించి గురుపూజోత్సవం సందర్భంగా స్మరించుకుందాం!

గురువు అంటే...

మాతృదేవోభవ - పితృదేవోభవ - ఆచార్యదేవోభవ అన్నారు పెద్దలు. తల్లి, తండ్రి తరువాత స్థానం గురువుదే. గురువు అనే పదానికి ప్రత్యేకమైన అర్ధముంది. గు అంటే చీకటి. రు అంటే తొలగించు అని అర్ధం. అజ్ఞానమనే చీకటిని తొలగిస్తాడు కాబట్టి గురువు అనే పేరు స్థిరపడిపోయింది. అంతే కాదు గు అంటే గుహ్యమైనది, తెలియనిది. రు అంటే దానిని రుచ్యము చేసేది. అంటే ఆ రహస్యమైన దానిని తెలియపరిచేది. ప్రేమ, ఆప్యాతలకు చిహ్నంగా నిలిచే గురువు విద్యార్థుల కలలను నిజం చేసే ప్రత్యక్ష దైవం. ప్రయత్నం మానవ లక్షణం. విద్యార్థి చేసే ప్రతి ప్రయత్నానికీ గురువు ఆశీస్సులు ఉంటాయి. ఉత్సాహ ప్రోత్సాహాలుంటాయి. గురువు నుంచి వాటిని పొందడం ముందుగా విద్యార్థి కర్తవ్యం. అది అతని బాధ్యత కూడా. బాధ్యతను విస్మరిస్తే భగవంతుడు కూడా ఏమీ చెయ్యలేడు. ఉపాధ్యాయుడంటే పాఠశాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే వ్యక్తే కానక్కరలేదు. బ్రతుకుతెరువుకోసం పాఠాలు చెప్పుకునే ప్రతివ్యక్తీ ఉపాధ్యాయుడే.బ్రతుకు మార్గాన్ని పాఠశాల నుండి చూపించే ఉద్యోగస్తుడూ ఉపాధ్యాయుడే. ఉపాధ్యాయుడు ఎక్కడివాడైనా ఆయన స్థానం అత్యుత్తమమైనది. అనిర్వచనీయమైనది. ఆయన తరగతిలో చెప్పే ప్రతి పాఠమూ ఒక సూక్తి వంటిది. అందుకే పాఠాలతోపాటు ఆయన బోధించే సారాంశం, పాఠాలతో ప్రత్యక్ష సంబంధం లేనిదైనా అది విద్యార్థి భవిష్యత్తు మీద పరోక్ష సంబంధాన్ని ప్రగాఢంగా చూపుతుంది. కాబట్టి ఉపాధ్యాయుడి వాక్కుకు అంత శక్తి ఉంది. విద్యార్థి చివరి దశ వరకు అతని వెన్నంటే ఉంటుంది. విద్యార్థి ...సంఘానికి దేహం వంటివాడైతే ఉపాధ్యాయుడు ఆత్మ. అటువంటి ఉపాధ్యాయుడిని ప్రతి యేటా సత్కరించుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల మీదే కాదు, సమాజం మీద కూడ ఉంది.అదృష్టవశాత్తూ సంప్రదాయాలకు పెద్ద పీట వేసే మన దేశంలో ఉపాధ్యాయుడికి ఉన్నత స్థానమే ఉంది. ఒక కుటుంబంలాంటి సమాజంలో ఎవరు ఏ బాధ్యతను నిర్వహిస్తున్నా గురువు నిర్వహించే బాధ్యత సాటిలేనిది. దేనితోనూ పోల్చడానికి వీలులేనిది. ఎందుకంటే గురువు జీవితాన్ని మారుస్తాడు. ఒక తల్లి లేదా తండ్రి తమ తమ కుటుంబాలపై ప్రభావం చూపవచ్చు. కాని ఒక గురువు బాధ్యత ఆ సమాజం పైనే తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. గురువు జాతీయ నిర్మాణకర్త కాబట్టి కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటాడు.ే విద్యార్థుల మనసును విశ్లేషించడంలో ఉపాధ్యాయుడు ఎంతో ముందుంటాడు. అందుకోసం అతడు ఆ విద్యార్థితో ఎంతో చనువుగా మెలుగుతాడు. అతనితో స్నేహం చేస్తాడు. అదంతా జరగాలంటే ఆ ఉపాధ్యాయుడికి ఎంతో సహనం అవసరం. అసహనం ఎదుటి వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుంది కాబట్టి శాంతానికి చిహ్నంగా ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిలిచివుంటాడు. అంతే కాదు ఉపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తును సన్మార్గంలోకి తీసుకెళ్ళే మార్గదర్శిగాను, వారి మానసిక ఉన్నతికి పాటుపడే వైద్యుడుగానూ, వివిధ రకాల పరిస్థితులను విడమరచి చెప్పడంలో సైంటిస్టుగానూ ఉండి విద్యార్థికి సంపూర్ణ అవగాహన కలిగేట్లు చేస్తాడు. విద్యార్థి కూడా ఆ విద్యాలయంలో తన విద్య పూర్తి కాగానే ఆ ఉపాధ్యాయుడితో తన పని పూర్త పోయిందనుకోకూడదు. విద్యాలయంనుంచి బైటికొచ్చాకే అతనికి ఉపాధ్యాయుడి సందేశం అవసరమవుతుంది. అప్పటివరకు కంటికి రెప్పలా చూసుకున్న ఉపాధ్యాయుడి స్థానంలో అతనికి ఆ ఉపాధ్యాయుడి సందేశం మాత్రమే తోడుగా ఉంటుంది. కాబట్టి ఉపాధ్యాయుడి దగ్గర్నుంచి అప్పటివరకు తాను నేర్చుకున్న నడవడి, క్రమశిక్షణ మాత్రమే అతను పై అంతస్తులకు ఎదిగేందుకు దోహదపడతాయి. ఇప్పుడే విద్యార్థి అత్యంత జాగరూకతతో నడుచుకోవాలి. ఇది అతని భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది కాబట్టి తన గురువును తలుచుకుంటూ అడుగులేస్తే ఆ అడుగులు మరి అభ్యుదయంవైపే చకాచకా సగుతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రపంచంలో సార్ అని ప్రతిఒక్కరూ , చివరకు దేశ ప్రథమ పౌరుడు రాష్ట్రపతి సైతం సార్ అ ఇ సంబోధించతగ్గ ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడు మాత్రమే.

మహాగురువు రాధాకృష్ణన్

పాఠాలు చెప్పే గురువులు చాలామందే ఉంటారు గానీ, విద్యార్థుల మనసులను ఆకట్టుకునే గురువులు చాలా అరుదుగా మాత్రమే ఉంటారు. విద్యార్థులు బ్రహ్మరథం పట్టే గురువులు మరీ అరుదుగా ఉంటారు. మన దేశానికి రెండవ రాష్ట్రపతి, మొదటి ఉపరాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అత్యంత అరుదైన గురువుల కోవలోకి చెందుతారు. ఆయన కలకత్తా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తుండగా, ఆయనకు మైసూరు వర్సిటీకి బదిలీ అయింది. కలకత్తాను వదిలి వెళ్లేటప్పుడు విద్యార్థులు ఆయనకు ప్రత్యేకంగా పూలతో అలంకరించిన బండిని ఏర్పాటు చేశారు. కలకత్తా యూనివర్సిటీ నుంచి రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే స్వయంగా బండిని లాగారు. తమ మనసులను చూరగొన్న గురువుకు ఆ విద్యార్థులు పలికిన అపురూపమైన వీడ్కోలు అది.అది విద్యార్థులకు ఆయన పట్ల వున్న ప్రేమకు సంకేతం. విద్యార్థుల భక్తిశ్రద్ధలను గమనించిన రాధాకృష్ణన్ కళ్ళు చెమ్మగిల్లాయి. అది గురుశిష్యుల హృదయానుబంధం. ఆ ప్రేమానుబంధం ఈనాడు అంతగా కానరాదు. ఇది స్వాతంత్ర్యానికి ముందు జరిగిన సంఘటన. దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రాధాకృష్ణన్‌ను పూజారి చేయాలని ఆయన తండ్రి భావించేవారు. ఆర్థిక కష్టాల మధ్యనే రాధాకృష్ణన్ చదువు కొనసాగించి, తత్వశాస్త్రంలో ఎంఏ పూర్తి చేశారు. తర్వాత అధ్యాపకుడిగా జీవితం మొదలుపెట్టారు. భారతీయ తత్వశాస్త్రాన్ని మథించి ఆయన రాసిన ఇండియన్ ఫిలాసఫీ అంతర్జాతీయంగా ప్రసిద్ధి పొందింది. రాధాకృష్ణన్ రాష్ట్రపతి అయిన తర్వాత పూర్వ విద్యార్థులు కొందరు ఆయన పుట్టినరోజును ఘనంగా ఏర్పాటు చేయాలనుకున్నారు. అయితే, తన పుట్టినరోజును ఉపాధ్యాయులందరినీ గౌరవించుకునే రోజుగా పాటిస్తే సంతోషిస్తానని రాధాకృష్ణన్ చెప్పారు. అప్పటి నుంచి ఆయన పుట్టినరోజు సెప్టెంబర్ 5న గురు దినోత్సవంగా పాటించడం ఆనవాయితీగా వస్తోంది. వ్యక్తిని, సమాజ జీవనాన్ని, దేశ అభ్యున్నతిని తీర్చిదిద్దేబడేది పార్లమెంటులో కాదు, పాఠశాల తరగతి గదిలో అనేది నానుడి. ఈ సూత్రాన్ని అక్షరశః పాటించి అతి చిన్న వయసులోనే ఉపాధ్యాయుడుగా, ఉపన్యాసకుడుగా, అధ్యాపకుడుగా, ప్రాధ్యాపకుడుగా, ఉపకులపతిగా, తత్వశాస్త్ర వేత్తగా, వేదాంతిగా, భారత రాయ బారిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా బహుముఖ ప్రజ్ఞాపాటవాలు కల్గిన, భారతమాత కీర్తి కిరీటంలో పొదిగిన రత్నం డాసర్వేపల్లి రాధాకృష్ణన్. ఆయన పుట్టిన రోజునే మనం టీచర్స్ డేగా పాటిస్తున్నాం. ఎందుకంటే ఆయన దేశానికే మహాగురువు.

ఆదర్శ విద్యార్థి

మద్రాసుకు ఈశాన్యంగా 64 కిలోమీటర్ల దూరాన ఉన్న తిరుత్తణిలో 5 సెప్టెంబర్ 1888 సంవత్సరంలో వీరస్వామి, సీతమ్మ పుణ్యదంపతులకు కల్గిన సంతానం రాధాకృష్ణన్. మాతృభాష తెలుగు. చిన్న వయసునుండే అత్యంత ప్రతిభ, అసాధారణ తెలివి తేటలు కల్గిన రాధ, ప్రాథమిక విద్య తిరుత్తణి, తిరుపతి, నెల్లూరులలో, ఎం.ఏ. మద్రాసు క్రిష్టియన్ కళాశాలలో పూర్తి చేశారు. 18 సంవత్సరాల వయసులో శివ కామమ్మతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు. క్రైస్తవ కళాశాలలో చదివినందువల్ల మత గ్రంథాలపై ఆసక్తి పెరిగింది. క్రైస్తవుల కొత్త నిబంధన గ్రంథం బాగా చదివాడు. స్వామి వివేకానందుని వలన అబ్బిన భారతీయ మతతత్వ జ్ఞానానంత గ్రంథాలను క్షుణ్ణంగా చదవాలనే జిజ్ఞాసను పెంచింది. ఫలితంగా వేదాంత నీతిశాస్త్రం అనే సుదీర్ఘ వ్యాసం రాశారు. దీన్ని 1908 సంవత్సరంలో గ్రంథంగా అచ్చువేశారు. రాధాకృష్ణన్ ప్రతిభను ప్రముఖ పండితులు ప్రశంసించారు. ఏ.జి.హగ్ అనే ఆచార్యుడు ఏకంగా యోగ్యతా పత్రాన్ని అందజేశాడు. తనతోటి విద్యార్థులకు, క్రింది తరగతులవారికి అర్థంకాని పాఠాలను బోధించేవాడు. ఆదర్శ విద్యార్థిగా నిలిచారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి సర్వేపల్లి

పట్టభద్రుడైన రాధాకృష్ణన్ ప్రతిభను గుర్తించి మద్రాసు ప్రెసిడెన్సి కళాశాల సహ ఆచార్యునిగా నియమించింది. బక్కపలుచగా, విశాల ఫాలభాగం, కొనదేరిన ముక్కు, తెల్లని తలపాగ, పొడవైన పసువు పచ్చని కోటు, చురుకుదనానికి, కుశాగ్రబుద్ధికి ప్రతిరూపంగా ఉండేవారు రాధాకృష్ణన్. ఆచార్యుడుగా పనిచేస్తూనే హిందూ వైదిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక, సాహిత్యా న్నంతా ఔపోశన పట్టేశారు. విదేశీ తత్వవేత్తలైన ప్లేటో, ప్లోటినస్, కెంట్, బ్రోడ్లీ, బెర్గ్‌సన్, షేక్స్పియర్, అల్బోర్ట్ తదితరుల గ్రంథాలను చదివాడు. తన రచనలలో వారి మాటలను సందర్భానుసారంగా ఉల్లేఖించేవారాయన. భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశపెట్టి, ప్రపంచ తాత్వికులకు హైందవ తత్వాన్ని అందించే వారధిగా సఫలురయ్యారుమన రాధాకృష్ణన్. ఎథిక్స్ ఆఫ్ ది వేదాంత అనే విమర్శనకుగాను 1911లో ఎమ్.ఏ.పట్టా వచ్చింది. ప్రపంచంలోని మతతత్వవాదులకు భారతీయ శ్రేష్ఠత్వాన్ని స్పష్టం చేసి అవగాహన కల్గించారు రాధాకృష్ణన్. మత విశ్వాసము, శాంతి కాముకత్వము, భగవద్భక్తి, ఆధ్యాత్మిక శక్తి మాత్రమే మానవున్ని పతనం నుండి, మృత్యువు నుండి కాపాడగల్గుతుందని, అందుకే ఆధ్యాత్మిక శక్తిని సాధించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఈ మతధర్మాలను సాటి మానవులకు చెప్పి బోధించుట భారతీయుల కనీస ధర్మం అని కర్తవ్య బోధ చేశారు రాధాకృష్ణన్. అంతేకాదు డాక్టర్ ఆశుతోష్ ముఖర్జీ, రవీంద్రనాథ్ ఠాగూర్‌ల కోరిక మేరకు కలకత్తా విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్రం బోధించారు. మైసూర్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. భారతీయ తత్వశాస్త్రం అనే గ్రంథాన్ని కలకత్తాలో ఉన్నప్పుడే రాశారు. 1931లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా ఉన్నప్పుడు విశ్వవిద్యాలయ అభివృద్ధితో పాటు, సమరసత, సమైక్యత, సాంఘిక సంస్కరణలకు విద్యాలయాన్ని వేదికగా మార్చారు. ఆర్ట్స్, సైన్స్ శాఖలలో విద్యార్థులకు హాస్టలు వసతి ప్రారంభిం చారు. మొదట్లో కులాలవారిగా ప్రత్యేక భోజన సదుపాయాలు ఉండేవి. దీనిని మార్చివేసి అందరికి, అన్ని కులాలవారికీ ఒకేచోటు భోజన పద్ధతిని మొదలు పెట్టించారు సమైక్యతా భావనను చాటిచెప్పిన మహా గురువు మన రాధాకృష్ణన్..తన చతురతతో ఆంగ్లేయులకు, దేశభక్తులకు చక్కని సమన్వయాన్ని సాధిస్తూ విశ్వవిద్యాలయాల్లో విద్యను, దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని కుంటుపడకుండా చూశారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృాఎష్ణన్.

మాస్కోలో భారత రాయబారిగా..

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1949లో రాధాకృష్ణన్ మాస్కోలో భారత రాయబారిగా పనిచేశారు. తన ఉదాత్త ఉన్నత భావాలతో సమన్వయ శక్తితో, సమస్య పరిష్కార ప్రజ్ఞతో రష్యావారి హృదయాలను చూరగొన్నారు. భారత్ రష్యాల స్నేహ బంధం బలపడేట్లు చేశారు. ఒకరోజు రాధాకృష్ణన్ా తన మిత్రులతో టీ తాగుతుండగా ఫోన్ మోగింది. స్టాలిన్ మిమ్ములను కలవాలనుకుంటున్నారు అని సమాచారం. స్టాలిన్ రాధాకృష్ణన్. అలవాట్లను తెలుసుకొని సాధారణంగా అర్ధరాత్రి ఏర్పాటుచేసే సమావేశాన్ని రాత్రి 9 గంటలకే ఏర్పాటు చేశారు. సమావేశానంతరం రాధాకృష్ణన్ సామాన్య దేశభక్తుడు కాదు. మానవుల వేదనకు ఆయన హృదయం ఎప్పుడూ స్పందిస్తుంది. అంతటి మెత్తని మనసాయనదని స్టాలిన్ వ్యాఖ్యానించారట.అంటే సామ్రాజ్యవాది నోట మానవ తను మేల్కొల్పగల్గిన మానవతా వాది మన రాధాకృష్ణన్. అంతేకాదు, 1952లో రష్యా నుండి తిరిగి వచ్చే సమయంలో ఏర్పాటు చేసిన సమావేశం విశేషాలను రాధాకృష్ణన్ వివరించారు. తాను తిరిగి వచ్చే సమయంలో స్టాలిన్ ముఖం కొంత పొంగి ఉందని, ఆయన వీపును తట్టానని, తలను చేతితో నిమిరి ధైర్యం చెప్పాని చెప్పారు రాధాకృష్ణన్.అయినా స్టాలిన్ బాధపడుతూ నన్ను మానవునిగా ఆదరించిన వారు ఇంతవరకు మీరు ఒక్కరేనని, నన్నందరు క్రూర జంతువువలె చూస్తారని, మీరు చిరకాలం సుఖంగా జీవించండి విష్ చేశారట స్టాలిన్.అంతేకాదు నేను మాత్రం ఇంకెంతో కాలం ఉండను అని తన మనసులోని బాధను చెప్పారట స్టాలిన్. తరువాత ఆరు నెలలలో స్టాలిన్ చనిపోయారు.




భారత రండవ రాష్ట్రపతి

మొదటిసారి భారతదేశానికి ే వేదాంతి, రాజాధికారి అయ్యారు. ఆయనే రాధాకృష్ణన్. మొదటి భారతదేశ పాలకుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృాఎష్ణన్. భారతదేశానికి ఆయన రాష్ట్రపతి కావడంతో తత్వశాస్త్రం గౌరవాన్ని పొందిందని అమెరికా యూరప్ ఖండాల తత్త్వజ్ఞు లలో ఒకరైన బెర్ట్రాండ్ రస్సెల్ అనడం ఇక్కడ గమనార్హం. రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ కోరిక మేరకు 1952-62 వరకు భారత ఉపరాష్ట్రపతిగా పనిచేశారు. 1962లో బాబూ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి పదవి నుండి విరమించుకున్నారు. వారి తర్వాత రాష్ట్రపతిగా ఉన్న సర్వేపల్లి అయిదేళ్ళ కాలంలో ఎన్నో దేశాల్లో పర్యటించారు. అసమాన వాగ్ధాటితో, ప్రాచ్య పాశ్చాత్వ తత్వశాస్త్రాలపై చేసిన ఉపన్యాసాలు అన్ని దేశాల వారిని ఆశ్చర్యపరిచాయి.

అలంకరించిన పదవులు,,

1931లో సి.ఆర్.రెడ్డి తర్వాత రాధాకృష్ణన్ ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్‌గా పనిచేశారు. అప్పట్లో ఆయన పిలుపుననుసరించి ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, హుమయూన్ కబీర్ వంటి మేధావులు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్లుగా పనిచేశారు. 1931లోనే రాధాకృష్ణన్ లీగ్ ఆఫ్ నేషన్స్ 'ఇంటలెక్చ్యుయల్ కో-ఆపరేషన్ కమిటి' సభ్యులుగా ఎన్నుకోబడినారు. 1936లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రాచ్యమతాల గౌరవాధ్యపకులయ్యారు. చైనా, అమెరికా దేశాల్లో పర్యటించి పెక్కు ప్రసంగాలు చేశారు. 1946లో ఏర్పడిన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులయ్యారు. 1947 ఆగష్టు 14-15తేదీన మధ్యరాత్రి 'స్వాతంత్ర్యోదయం' సందర్భాన ఆయన చేసిన ప్రసంగం సభ్యులను ఎంతో ఉత్తేజపరిచింది. ఇక 1949లో భారతదేశంలో ఉన్నత విద్యాసంస్కరణలు ప్రవేశపెట్టాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన కమిటికి రాధాకృష్ణన్ అధ్యక్షులుగా వ్యవహరించారు. అంతేకాకుండా ఆయన పలు రచనలు చేశారు. ముఖ్యమైన ఉపనిషత్తులు, ఈస్ట్ అండ్ వెస్ట్ సమ్-రెఫ్లెక్షన్, రికవరీ ఆఫ్ ఫేత్, ఎ సోర్స్ బుక్ ఇన్ ఇండియన్ ఫిలాసఫి, కాన్సెప్ట్ ఆఫ్ లైఫ్ వంటి చాలా గొప్ప గ్రంథాలు రచించారు.



గురువులను గౌరవించడం మన సంస్కృతి

సమాజ నిర్మాణంలో కీలకపాత్ర వహించే ఉపాధ్యాయుడి పేరు మీద ఒక ప్రత్యేక రోజుని ఏర్పాటు చేసి ఆ వృత్తిని గౌరవిస్తుండడం మన సంస్కృతిలో నేడు అంతర్భాగమై పోయింది. ఇది ఎంతైనా గర్వించతగ్గ విషయం. ఈ రోజుని ప్రతి విద్యాలయంలోనూ ఎంతో ఘనంగా నిర్వహించాలి. ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం ద్వారా వారి సేవలను గౌరవించాలి. వారి ఆదర్శాలను అనుసరించాలి. ఒకప్పుడు బ్రతకలేక బడి పంతులు అనిపించుకున్న వృాఎత్తి నేడు నేడు బ్రతుకు కొరకు బడి పంతులు అని వేనోళ్ళ కీర్తించబడుతుందంటే అందుకు కారణం సంఘ నిర్మాణంలో ఉపాధ్యాయుడు నిర్వర్తించిన పాత్రతప్ప మరోటి కాదు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దృష్టిలో తత్వం అనేది జీవితాన్ని అర్థం చేసుకోవడానికి ఒక మార్గం. భారతీయ తత్వం అర్థం చేసుకోవడమనేది ఒక సాంస్కృతిక చికిత్సగా భావించేవారు. ఇలా రాధా కృష్ణన్ జీవితాన్ని విద్యాబోధన పట్ల వారి నిబద్ధతను అర్థం చేసుకొని ఆ మేరు నఘధీరుడిని అనుస రించడమే నేటి ఉపాధ్యాయుల కర్తవ్యం.

ఆనాటి అందాల తారలు

జమున



ఏతెలుగు మాతృభాషకాకపోయినా తెలుగునేలలో పెరిగి, తెలుగు చలన చిత్రంలో అరుదైన కథానాయికగా గుర్తింపు పొందిన నటి జమున. 1936 ఆగష్టు 30 న హంపీలో పుట్టింది. ఆమె తల్లితండ్రులు నిప్పని శ్రీనివాసరావు, కౌసల్యాదేవి. ఆయన ఒక వ్యాపారవేత్త. బాల్యం గడిచింది గుంటూరు జిల్లా దుగ్గిరాలలో. జమునకు ముందుగా నిర్ణయించిన పేరు జనాభాయి. జన్మ నక్షత్రం రీత్యా ఏదైనా నది పేరు ఉండాలని జ్యోతిష్కులు చెప్పడంతో మధ్యలో 'ము' అక్షరం చేర్చి జమునగా మార్చారు. ఉత్తరాదివారు యమునను జమునగా పిలవడంతో ఆమెకు ఆ పేరు ఉంచారు. సినీనటుడు జగ్గయ్యదీ అదే గ్రామం కావడంతొ జమున కుటుంబానికి జగ్గయ్యతో పరిచయం ఉంది. సహజంగా బెరుకు లేని జమున స్కూలులో చదివేకాలంలో నాటకాలపై ఆకర్షితురాలయ్యింది. తెనాలి సమీపంలోని మండూరు గ్రామంలో 'ఖిల్జీ రాజ్య పతనం ' అనే నాటిక ప్రదర్శన కోసం ప్రత్యేకంగా జగ్గయ్య జమున ఎంపిక చేసుకుని తీసుకు వెళ్ళాడు. ఇదే నాటికలో మరో ప్రముఖ నటుడు గుమ్మడి కూడా నటించాడు. నాటకాలలో ఆమె ప్రతిభ నలుమూలలకూ పాకడం వల్ల సినిమా అవకాశాలు ఆమెను వెతుక్కుంటూ వచ్చాయి. జమున .. అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య, నందమూరి తారక రామారావు తదితర నటుల సరసన నాయికగా నటించింది. ఎన్ని పాత్రలలో నటించినా ఆమెకు బాగ పేరు తెచ్చింది సత్యభామ పాత్రే. ఆ పాత్రలో ఇప్పటికీ ఆమెను తప్ప మరొకరిని ఊహించుకోలేము అన్నట్టుగా నటించిందీమె. వినాయకచవితి చిత్రంలో మొదటి సారి సత్యభామలో జమున కనిపిస్తుంది. ఆ తర్వాత శ్రీకృ్ష్ణ తులాభారం చిత్రంలో కూడా అదే పాత్ర వేసింది. ఈ సినిమాలో సత్యభామ ఆహార్యం గురించి ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సినిమాలోని పాత్రే ఆమెకు పేరుతెచ్చింది.కళపై ఉన్న మక్కువతో నాటకాల్లో బుర్రకథ బ్రహ్మనాజర్ దగ్గర శిక్షణ తీసుకోవటం తన నట జీవితానికి పట్టం కట్టింది. సినీతారలుగా ఉండి, రాజకీయాలలో ప్రవేశించి రాణించిన కథానాయికలలో ఆమె అగ్రస్థానంలో ఉంటారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ అంటే ఉన్న అభిమానం, గౌరవం నన్ను రాజకీయాల లోకి లాక్కొచ్చాయి. ఈమె తెలుగు సినిమాలే కాక తమిళం, హిందీ సినిమాలలో కూడా నటించింది. ఆమె నటించిన మిస్సమ్మ, ఇల్లరికం, ఇలవేల్పు, లేతమనసులు, గుండమ్మ కథ చిత్రాలు విజయవంతమయ్యి రజతొత్సవం జరుపుకున్నాయి. జమున చిన్నతనం నుండే నాటకాలలో నటించేవారు. జమున తల్లి ఆమెకు శాస్త్రీయ సంగీతం, హార్మోనీయంలలో శిక్షణ ఇప్పించారు. మా భూమి నాటకంలో జమున ఒక పాత్ర పోషించగా, ఆమె అభినయం నచ్చి ఆమెకు పుట్టిల్లు (1953)లో నటిగా అవకాశం ఇచ్చారు. ఆ సినిమాతో సినిమాలలోకి తెరంగేట్రం చేశారామె.తెలుగు, దక్షిణభారత భాషల్లో కలిపి ఆమె 198 సినిమాలు చేశారు. పలు హిందీ సినిమాలలో కూడా నటించారు. 1967లో ఆమె హిందీలో చేసిన మిలన్ సినిమా, 1964లో విడుదలైన మూగమనసులు సినిమాలకు గాను ఉత్తమ సహాయ నటిగా ఫిలింఫేర్ అవార్డు లభించింది. తెలుగు ఆర్టిస్ట్ అసోసియేషన్ అనే సంస్థ నెలకొల్పి 25సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారామె. 1980లలో కాంగ్రెస్ పార్టీలో చేరి రాజమండ్ర నియోజకవర్గం నుంచి 1989లో లోక్ సభకు ఎంపిగా ఎన్నికయ్యారు. ఆ తరువాత రాజకీయల నుండి తప్పుకున్నా, 1990వ దశకంలో భారతీయ జనతా పార్టీ తరఫున ప్రచారం చేశారు. 1965లో జూలూరి రమణరావును వివాహం చేసుకున్నారు జమున. ఆయన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జువాలజీ ప్రొఫెసర్ గా పనిచేశారు. 2014 నవంబరు 10లో గుండెపోటుతో మరణించారు ఆయన. ఇక 1968:లో మిలన్ సినిమాకు గాను ఉత్తమ సహాయ నటిగా ఫిలింఫేర్ అవారు, 1964లో మూగమనసులు చిత్రానికిగాను ఉత్తమ సహాయ నటిగా ఫిలింఫేర్ అవార్డు, 2008లో ఎన్.టి.ఆర్ జాతీయ పురస్కారం ఆమెను వరించాయి.



ఎస్.వరలక్ష్మి

ఎస్.వరలక్ష్మి తెలుగు సినిమా నటీమణి మరియు గాయని. ఈమె 1937 సంవత్సరం జగ్గంపేటలో జన్మించారు. అలనాటి తెలుగు కథానాయిక, సత్యహరిశ్చంద్రలో చంద్రమతిగా, లవకుశలో భూదేవిగా ఆమె పోషించిన పాత్రలు ప్రేక్షకులకు అలరించాయి. తన పాత్రకు తానే పాటలు పాడుకునే ఆమె కంఠస్వరం పాతతరవు ప్రేక్షకులకు సుపరిచితమే. వయ్యారి భామలు వగలమారి భర్తలు, ముద్దుల కృష్ణయ్య తదితర పలు తెలుగు చిత్రాలతో పాటు వీరపాండ్య కట్టబొమ్మన్, పణమా పాశమా, గుణ వంటి ప్రఖ్యాత తమిళ చిత్రాల్లోనూ ఆమె నటించారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎల్. శ్రీనివాసన్‌ను పెళ్లాడారు. వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. యస్.వరలక్ష్మి గూడవల్లి రామబ్రహ్మం ప్రోత్సాహంతో బాలనటిగా సినిమారంగంలోకి అడుగుపెట్టింది. మొదటి చిత్రం 'బాలయోగిని' (1937) తర్వాత 'రైతుబిడ్డ' (1939)లో పి.సూరిబాబు కూతురుగా నటించింది. 'ఇల్లాలు'లో ఆమె పాడిన 'కోయిలొకసారొచ్చి కూసిపోయింది' పాటతో పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకుంది. ఎస్.రాజేశ్వరరావుతో కలిసి 'శాంత బాలనాగమ్మ' (1942)లో నటించింది. ఆ సినిమాలో రాజేశ్వరరావుతో కలిసి పాడిన పాటలు ఈనాడు లభించటం లేదు. తర్వాత 'మాయాలోకం' (1945)లో నటించినా ఆంధ్రలోకానికి బాగా తెలిసింది 'పల్నాటి యుద్ధం' చిత్రంతోనే. ఈ చిత్రంలోని పాటల్ని మద్రాసు ఆలిండియా రేడియో వారు రికార్డింగ్ అయిన మరుసటి రోజే ప్రసారం చేశారు. ఆ ఘనత అంతకుముందూ, ఆ తర్వాత కూడా మరెవరికీ దక్కలేదు. అక్కినేని నాగేశ్వరరావు పెళ్ళికి కచేరి చేసింది. శివాజీ గణేశన్‌తో కలిసి నటించిన 'వీరపాండ్య కట్టబొమ్మన్' చిత్రం కైరోలో జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ప్రదర్శింపబడినపుడు వరలక్ష్మి గాత్రానికి ప్రత్యేక ప్రశంసలు లభించాయి. పి.సూరిబాబు, రాజేశ్వరీ ట్రూప్‌లతో కలిసి ఆంధ్రదేశమంతా తిరిగి నాటకాలు వేసింది వరలక్ష్మి. కన్నాంబ ప్రోత్సాహంతో నిర్మాతగా మారి 'వరలక్ష్మి పిక్చర్స్' ప్రారంభించి తొలిసారిగా 'సతీ సావిత్రి' (1957) నిర్మించింది. మంగళంపల్లి బాలమురళీకృష్ణను సినిమారంగానికి పరిచయం చేసిన చిత్రమిది. ఎనిమిది మంది సంగీత దర్శకులు పనిచేయడం ఈ సినిమా విశేషం. ఎస్.వరలక్ష్మి ఎవరినీ ఎక్కువగా కలిసేది కాదు. ఎక్కడికీ వెళ్లేది కాదు. పబ్లిక్ ఫంక్షన్స్‌ను తప్పించుకునేది. చాలా విషయాల్లో కన్నాంబను ఆదర్శంగా తీసుకునేది. శాంతకుమారి కూతురు పద్మకు వరలక్ష్మి కూతురు నళినికి స్నేహం. ఎందుకనో వరలక్ష్మి నిజ జీవితం అంత సంతృప్తిగా సాగలేదనిపిస్తుంది. ఆమె ఒక్కగానొక్క కుమారుడు మానసికంగా ఎదగలేదు. ఇది ఆమెను నిరంతరం బాధించేది. ఆమె భర్త పి.ఎల్.శ్రీనివాసన్ (కణ్ణదాసన్ తమ్ముడు) మరణించిన తర్వాత, చాలా ఆస్తి పోగొట్టుకుంది. షావుకారు జానకి, తనూ తెలుగువాళ్లకంటే తమిళులకే ఎక్కువ ఋణపడి ఉన్నామని పదేపదే చెప్పేది. పి.శాంతకుమారి చనిపోయిన రోజు బాధతో ఉపవాసం చేసింది వరలక్ష్మి. 'అందరూ వెళ్లిపోతున్నారు – ఇక చెన్నైలో ఏముంది?' అని నిర్వేదంగా మాట్లాడేది. ఏ కచేరీలోనూ, ఏ టీవీ ఛానల్ కార్యక్రమాల్లోనూ ఔత్సాహిక గాయనీగాయకులెవరూ వరలక్ష్మి పాటల్ని ఎన్నుకుని పాడరు. ఎందుకంటే అవి పాడటం కష్టం. నేపథ్య గాయని, నటి ఎస్.వరలక్ష్మి తన 84ఏట చెన్నై మహాలింగపురంలోని స్వగృహంలో ¬2009, సెప్టెంబర్ 22న కన్నుమూసింది.

నిద్రపోయి కలగన్నాను బ్రతుకంతా సుందరమని. మేలుకొని కనుగొన్నాను బ్రతుకు పెద్ద బాధ్యత అని. -గొథె

కథ

తలపుల జలపాతం

ఏమండోయ్..శ్రీమతి గారు...అలక చాలించి..ఇటు దయచేయండీ

కార్తీక్ పెదవి వరకూ వచ్చిన మాటలు..

బయటకు రాలేక గొంతులోనే ఊగిసలాడుతున్నాయి. మీ పప్పులేమీ ఉడకవు..కాస్త దూరంగా జరగండి అంటూ మౌక్తిక కోరచూపు సైగలతో సందేశం పంపుతోంది

★★★★

కట్టిన పూలమొగ్గలు పూలుగా విచ్చుకునే వేళ అది. ధూపం మత్తుగా పడకగదిలో తిరుగాడే సమయం అది. తాంబూలం తనలో పచ్చకర్పూరం జాజికాయ సువాసనను దాచుకొని ముడుచుకునే పొద్దు అది. వలపుల జలపాతంలో కేరింతలు కొట్టే ఆ జంటను

చంద్రుడు మబ్బులను చాటుచేసుకుని తొంగి చూసి కుళ్ళుకునే రాత్రి సమయం అది.

పెళ్లైన నాలుగు సంవత్సరాలుగా విరామం ఎరుగని ఆ పూల పడక

ఈరోజు సరికొత్తగా రగులుతున్న మౌనం వెనుక దాగున్న భాష్యం ఏమిటో అర్థం కాక బిత్తర చూపులు చూస్తోంది...

వారి వేగం ఎప్పటికైనా నేనందుకోగలనా అని పరుగులు తీసి ఆయసపడే ఫంకా అసలు జరిగిన విషయం ఏమిటో బోధపడక చిన్నగా తిరుగుతోంది. ప్రపంచాన్ని శాసించే కాలం ఆగదిలో మాత్రం ఎలా అడుగులో అడుగేసు కుంటూ వెళుతుందో అని గడియారం ఆలోచిస్తూ కదులుతోంది.

మౌక్తిక పడకగదిలో అసహనంగా పడుకొని ఉంది. ఆమె పడుకున్న తీరు..ఆ భంగిమలో చక్కగా కనపడుతున్న నడుమువంపు చూసి కార్తీక్ మనసు లయ తప్పుతున్నా గంభీరంగా పుస్తక చదువుతున్నట్లు నటిస్తున్నాడు.

బుజ్జిగాడు హాయిగా ఉయ్యాలలో నిద్రపోతున్నాడు.

డైనింగ్ టేబుల్ పైన ఉన్న మువ్వొంకాయ్ కూర,పప్పుచారు, ఆవిరి వడియాలు, గడ్డపెరుగు తినేసి వచ్చినా చాలా అసంతృప్తి గా అనిపిస్తోంది.

ప్రతిరోజు గోరుముద్దలు తినిపించుకుంటూ..ముద్దముద్దకూ చేసిన వంటలోని రుచిని ఆస్వాదిస్తూ.. మౌక్తిక కళ్ళలోని మెరుపులను జుర్రుకుంటూ.. చిరుకోపంతో చూసే

న టన న ం

పెళ్లైన నాలుగు సంవత్సరాలుగా విరామం
ఎరుగని ఆ పూల పడక
ఈరోజు సరికొత్తగా రగులుతున్న మౌనం వెనుక దాగున్న భాష్యం
ఏమిటో అర్థం కాక బిత్తర చూపులు చూస్తోంది...
వారి వేగం ఎప్పటికైనా నేనందుకోగలనా అని
పరుగులు తీసి ఆయసపడే ఫంకా అసలు జరిగిన విషయం ఏమిటో
బోధపడక చిన్నగా తిరుగుతోంది.
ప్రపంచాన్ని శాసించే కాలం ఆగదిలో మాత్రం ఎలా అడుగులో
అడుగేసుకుంటూ వెళుతుందో అని గడియారం
ఆలోచిస్తూ కదులుతోంది.

నంజుకుంటూ..

ఒక అరంగంటసేపైనా ఆనందం గా గడిపే అలవాటు ఉన్న కార్తీక్ కు... ఒక్కడే తినాల్సిరావడం అస్సలు నచ్చలేదు. రెండు రోజులుగా ఇదే వరస. కావల్సిన వన్నీ మౌక్తిక వేళకు అమర్చి పెడుతున్నా.. ఒక మాటా లేదు..ఒక తీయని నవ్వూ లేదు. పలకరించబోతే తప్పించుకొని తిరుగుతోంది. కార్తీక్ మనసు చివుక్కుమంటోంది.

ఎంత ప్రేమించాను. హృదయం లో ఎంత చోటిచ్చాను. అయినా నన్ను అర్థం చేసుకోలేదు.పెళ్లై నాలుగేళ్ళు.. బుజ్జిగాడికి రెండేళ్ళు..ఒక్కసారైనా ఒంటరిగా వదిలి ఉండగలిగానా.. ఏ అవసరాలకైనా..సహాయానికైనా అమ్మనో..అత్తనో ఇక్కడికే రప్పించాను కానీ.. కాన్పుకోసమైనా పుట్టింటికి పంపానా..పట్టణంలో వసతులు బాగుంటాయని.. సహాయానికి మనుషులు దొరుకుతారని ఎన్నెన్నో చెప్పి..ఎంతమంది ఇదెక్కడి చోద్యం అని బుగ్గలు నొక్కుకున్నా నేను విన్నానా..తనని విడిచి వున్నానా.. పండగలకూ పబ్బాలకూ వెళ్లినా వచ్చినా జంటగానే కదా..తను కూడా తను విడిచి ఉండలేనట్లు ఎంత బేలగా చూసేది..

ఇప్పుడు కొత్తగా మౌక్తిక లో ఎంత మార్పు వచ్చింది.

వాళ్ల పెద్దమ్మ కూతురు అమెరికానుంచి లేక లేక వచ్చిందట. వచ్చే గురువారం ఈమెగారు వెళ్లి చూడాలట. ఆ వచ్చే ఆమెను..మన ఇంటికే వచ్చి చూసిపోమంటే..అలా కుదరదట. అందరు బంధువులూ ఆరోజు వచ్చి కలుస్తారట. పొద్దున్నే ఆరుగంటలకంతా వెళ్లి రాత్రంతా వచ్చేస్తుందట. నాకు ఆరోజే ఆఫీసులో ఇన్స్పెక్షన్ ఉందని నెలముందే చెప్పాను కదా...తనకేం సులువుగా చెప్పేసింది. నేను నిద్రలేవగానే నిండు జాబిలిలాంటి తన అందమైన మొహం చిరునవ్వుతో కనిపించి..వేడివేడి ఫిల్టరు కాఫీ నాకు అందించి..ముద్దుముద్దుగా దగ్గరికి వచ్చి....ఇలా చెబితే వినేవాళ్లు..నేను శారీరక సుఖం కోసం చొంగ కారుస్తున్నట్లుగా అపార్థం చేసుకుంటారేమో..

కానీ పెళ్లిచూపుల్లో కలుసుకున్న మా కళ్లు .వేద మంత్రాల సాక్షిగా పడిన ఆ మూడు ముళ్లు. ఏడడుగులు నడిచి..ఏడుజన్మలను గుర్తు చేసిన కాళ్లు. మూడురాత్రులలోనే మనసులను పెనవేసి, సిగ్గును తరిమేసిన మా ఒళ్లు.. ఎన్నెన్ని కబుర్లు..మరెన్ని..అనుభూతులు

జీవితాన్ని సరికొత్తగా పరిచయం చేస్తున్న అనుభవాలు..అంతా కొత్తగా.. మత్తుగా..తియ్యగా..మార్చేసి నా జీవితం లోనికి నడిచివచ్చి సప్తవర్ణచిత్రంలా నన్ను మార్చివేసిన దేవతను ఒకరోజైనా వదిలి ఉండలేని అసక్తత. తను కనపడకుంటే ఆ పొద్దంతా ఎంత నిరాశక్తత. అయినా ఆమెకు వెళ్లాలని అంత ఉబలాటంగా ఉన్నప్పుడు నేనెందుకు ఆపడం..నిన్నటి నుంచి ఎంత నిరసన తెలుపుతోంది....

ఒకరోజు కాకపోతే నెలరోజులపాటు ఉండమను..నాకేం నష్టం..

అని కార్తీక్ తర్జన భర్జనలు పడుతున్నాడు



★★★★

అటువైపు తిరిగి పడుకొని ఉన్న మౌక్తిక ను చూస్తున్నాడు.

ఎంత అందమైన శిల్పంలా ఉంది. విరిసిన పారిజాత పుష్పంలా ఉంది.

బాగా అరగదీసి తనువంతా పూసుకోవాలి అనిపించే గంధపుచెక్కలా ఉంది. కళ్లు ఆర్పితే మాయమైపోతుందేమో అనిపించే దేవకన్యలా ఉంది. కౌగిలిలో నా ప్రేమను నివేదించాలని ఉంది.

అంతులేని ఆప్యాయతను నైవేద్యంగా సమర్పించాలని ఉంది.

ఎలా తన వద్దకు చేరడం..చేరకుండా ఎలా ఉండగలగడం

తనకోసమే పుట్టిన నేనును తన దరికి చేరకుండా ఉండి ఎలా మనగలగడం..పోనీ ఒక్కరోజే కదా ..పంపించనా..నేను కూడా తనతో వెళ్లాలంటే కుదరదే.. ఆరోజే..ఆఫీసులో ఇన్స్పెక్షన్ ఉండాలా.. హతవిధీ...ఎంత పరీక్ష పెట్టావయ్యా ..భగవంతుడా..నా సమస్యకు నీవే పరిష్కారం చూపాలి. నీకు నూటొక్క టెంకాయలు కొడతాను..నన్ను ఈ సమస్య నుంచి బయట పడేవయ్యా..అని కార్తీక్ వేదన క్షణక్షణం పెరిగిపోతోంది.

పెళ్ళి చూపుల్లో ఆమె అమాయకమైన చూపుల్లో చిక్కుకొని...

పెళ్లిలో తాళిబొట్టు కట్టేటప్పుడు ఆమె ఆరాధనతో కూడిన చూపుల్లో ముడిపడి..మొదటి రాత్రి..సిగ్గుతో పాటు కుతుహలాన్ని ఒలకబోసిన ఆ చూపుల మెరుపులతో కలబడి..ఎన్నెన్ని స్వప్నాలు సాకారం చేసుకున్నాను.

మరెన్నో స్వప్నాలకు అంకురార్పణ చేసుకున్నాను. ఎన్నోసార్లు నడిరేయి నిద్రలో నేను అటుతిరిగి పడుకుంటే ..తనవైపుకు తిప్పుకుని నా భుజం పై తలపెట్టుకొని ఎన్ని కబుర్లు గుసగుసగా చెప్పింది...మల్లెపూలదండ పరిమళంలా మాటలతో ఎంత మత్తెక్కించిందీ..అదంతా నటన కాబోలు..ఇకమీదట ఎంత వీలైయితే అంత దూరంలో ఉంచాలి. సాయంత్రం ఆరుకంతా మల్లెచెండుతో ప్రత్యక్షం అవకుండా..స్నేహితులతో అలాఅలా తిరిగి రాత్రి తొమ్మిదికి వస్తా ఇంటికి. ఆదివారం కూడా ఆఫీస్ లో గడిపేస్తా..అప్పుడు తెలిసొస్తుంది నా విలువేమిటో..ఇంకా ఏవేవో ఆలోచనలు కార్తీక్ మనసును తొలిచే లోపే..మౌక్తిక సెల్ రింగ్ అయ్యింది.

మౌక్తిక ఈసమయంలో ఎవరా అనుకుంటూ హలో అంది...

అటువైపు నుంచి విన్న మాటలతో మొహం ఒక్కసారిగా మబ్బుల్లోనుంచి బయటకు వచ్చిన నిండు జాబిల్లిలా ప్రకాశించింది. ఏమిటీ మన ప్రోగ్రాంలో చిన్న ఛేంజా..శుక్రవారం అందరూ ఇక్కడికే వస్తున్నారా.. అమ్మవారి గుడికి వెళ్లాలా..అయితే గురువారం.. నేను రానవసరం లేదా..సరే భోజనాల ఏర్పాట్లు అన్నీ నేను చూసుకుంటాను. తప్పకుండా అందరూ వచ్చేయండీ అంటూ మౌక్తిక గలగలా మాట్లాడేస్తోంది. కోలకళ్ళతో మధ్య మధ్యలో నన్ను కొరుకుతున్నట్లు చూస్తోంది. ఇంతలో కార్తీక్ సెల్ కు మెసెజ్ వచ్చినట్లుగా బీప్ సౌండ్ వచ్చింది. ఇన్స్పెక్షన్ వచ్చేనెలకు పోస్ట్ ఫోన్ అయ్యింది. అని అందులోని సారాంశం. యురేకా అని అరిచేసాడు కార్తీక్. మౌక్తిక ఆశ్చర్యం గా చూస్తుంటే విషయం చెప్పి.

అబ్బా...భగవంతుడిని వేడుకుంటే అమ్మవారు కనికరించారు.


అని భక్తి పూర్వకంగా చెంపలు వేసుకొని..మనం గురువారం మీ ఊరికి వెళదాము. శుక్రవారం అందరితో వచ్చి గుడికి వెళదాము.

భోజనాలు మంచి కాటరింగ్ వాళ్లకు అప్పగిద్దాం అని హుషారుగా చెప్పాడు కార్తీక్. ఆనందం తో కార్తీక్ ను అల్లుకుపోయింది మౌక్తిక. నిన్నటి నుంచి కారుమేఘంలా దడిపించిన సమస్య దూదిపింజలా ఎగిరి పోయింది. ఉపవాసం విరమించిన తరువాతి ఆకలి ఇద్దరినీ ఆక్రమించింది. నిన్నటి నుంచీ రానికోపాన్ని నటించలేక ఇద్దరి మనసులూ అవస్థ పడుతున్నాయి. గడి వేయని తలపుల తలుపులు భళ్లున తెరుచుకున్నాయి. వలపుల జలపాతంలో సరాగాలాడుతున్న వాళ్ల తొందరలో..గడివేయని పడకగది తలుపు ఇక తెరిచివుండటం అనవసరమని అర్థం చేసుకుని సిగ్గుతో మెల్లగా మూసుకుంది.



-గంజాం భ్రమరాంబ
9949932918

సూర్య బుడత



• పద్యాలు తెలుసుకుందామా

నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు
తళుకుబెళుకు రాళ్ళు తట్టెడేల?
చాటు పద్యములను చాలదా ఒక్కటి
విశ్వదాభిరామ వినుర వేమ

తాత్పర్యం:
నిజమైన మంచి నీలము ఒక్కటున్నాదానికి విలువ వుంటుంది కాని బుట్టనిండుగా తళుకు రాళ్ళకు విలువ వుండదు. అలాగే మంచి పద్యం ఒక్కటీ చాలును కదా.



అమాయకత్వం


భద్రపురం గ్రామంలో ఆనందాచారి అనే గురువు, భాస్కరం అనే శిష్యుడు ఉండేవారు. భాస్కరం చాలా అమాయకుడు. ఏ పని చెప్పినా సులువుగా అర్థం చేసుకోలేకపోయేవాడు. అయినా గురువుగారు శిష్యుడు అనాథ కావడంతో తన వద్దనే అట్టిపెట్టుకున్నాడు.

ఆనందాచారి కొత్త ఇల్లు కట్టుకుని గృహప్రవేశం చేశాడు. తర్వాత ఒక బండి తెచ్చి, బండిలో సామాన్లు పెట్టి శిష్యుడిని పిలిచి 'నాయనా! బండిలో సామాను తీసుకుని మనం కొత్త ఇంటికి వెళదాం! నేను బండి ముందు వెళుతుంటాను. నువ్వు బండి వెనుక నడుస్తూ కింద పడిపోయినవి తీసి బండిలో వేస్తూ ఉండు' అని చెప్పాడు 'అలాగే గురువుగారూ!' అన్నాడు భాస్కరం.

బండి బయల్దేరింది. ఆనందాచారి బండి ముందు వెళుతున్నాడు. భాస్కరం బండి వెనుక నడుస్తున్నాడు. బండి కొత్త ఇంటికి చేరుకుంది. సామాను దింపుదామని ఆనందాచారి వెనక్కు వచ్చి చూస్తే బండిలో సామాను నిండా పేడ ముద్దలు వేసి వున్నాయి. శిష్యుడిని పిలిచి 'ఇదేమిట్రా భాస్కరం! బండిలో సామాను మీద పేడ వేశావు?' అని అడగ్గా భాస్కరం అమాయకంగా 'గురువుగారూ! మీరే కదా కింద పడిపోయినవి తీసి బండ్లో వేయమన్నారు. దారి పొడవునా బండికి కట్టినఎద్దు పేడ కింద పడిపోతున్నదండీ, అందుకే తీసి బండిలో వేశానండీ' అని బదులిచ్చాడు.


శిష్యుడి అమాయకత్వానికి జాలిపడాలో, సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను అంతా కడిగి శుభ్రం చేసే ప్రయత్నంలో పడ్డాఉ ఆనందాచారి.


కథలోని నీతి: పెద్దలు చెప్పిన విషయంలో అర్థానిన చక్కగా గ్రహించి పనిచేయాలే తప్ప తెలివి తక్కువ పనులు చేయరాదు.



పిల్లలూ ఈ తల్లీ పిల్లల్ని కలపండి చూద్దాం...
ఇక్కడున్న బొమ్మలను జతచేయండి

దారిని చూపండి






ఈ జంతువులన్నీ బయటకు వెళ్ళి జూకి వెళ్ళే దానికి మర్చిపోయాయంట ఈ జంతువులకి జూలోకి ఎలా వెళ్ళాలో దారిని చూపించండి

రంగులు వేయండి

పిల్లలూ ఈ గుర్రానికి దాని పిల్లకు మంచి రంగును చూసి వేయండి



చుక్కలు కలపండి


బుడ్డి బుడ్డి పిల్లలూ మీకు ఎ,బి,సి,డిలు తెలుసా అయితే కలపండి చూద్దాం



తేడాలు గుర్తించండి



పిల్లకాయలు ఈ బొమ్మలో తేడాలని గుర్తిద్దామా!



ఒక తెలివి తక్కువ స్త్రీ ఒక తెలివైన పురుషుణ్ని అదుపులో పెట్టవచ్చు. కాని అతి తెలివైన స్త్రీని అదుపులో పెట్టడానికి పురుషుడు మూర్ఖుడై వుండాలి. -రుడ్యార్డ్ కిప్లింగ్



ఆడవాళ్ళని సుఖపెట్టాలంటే...

వాత్స్యాయన

రతికార్యాన్నిఎక్కువ సేపు కొనసాగించాలని ఉంటుంది. కాని ఒకసారి స్కలనం అయిందంటే, పురుషుడు ఫ్లాట్, స్త్రీకి అసంతృప్తి. ఒకే సిటింగ్ లో రెండు లేదా మూడు సార్లయినా సరే సంభోగం చేయాలని భావిస్తూ ఉంటారు. అసలు మొదటి సారి స్కలనమే బాగా లేటు చేస్తే పోలా? అది లేట్ చేయాలంటే ఏం చేయాలి? స్కలనం కాకుండా కామ వాంఛ ఎలా కొనసాగించాలి? అందుకుగాను కొన్ని చిట్కాలు చూడండి. స్కలనం అవకుండా ఒక నిమిషం లేదా గంటలు కూడా చేయవచ్చు. స్పర్శలలో అనుభూతులు పంచాలి. సెక్స్ ఎలా చేస్తామా అని ఆందోళన చెందకండి. కొన్ని పరిమితులు పెట్టుకోండి. ఎంతవరకు స్పందించాలి? ఏ ఏ పనులు చేయరాదనేది తెలుసుకోండి. మీకు వెంటనే స్కలనం కలిగించే కదలికలను నిలువుచేయండి. రిలాక్స్ అవటం అనేది ఒక ప్రధాన అంశం. ఏ మాత్రం తొందర పడ్డా మీకు త్వరిత స్కలనం అవుతుంది. మీ నరాలను పూర్తిగా అదుపులో పెట్టుకోండి. ఆనందాన్ని ఒకే సారి అనుభవించకండి. మన శరీరాల గురించి అధికంగా తెలిస్తే, సెక్స్ గురించి పూర్తిగా తెలుసుకుంటే, మనకు స్పర్శ సుఖం ఎలా కలుగుతుందనేది అర్థం అవుతుంది. అతిగా సుఖ స్థానాలు స్పర్శించకండి. ఆనందానికి ఒక సమయం పెట్టుకోండి. సుఖ స్థానాలు, జననాంగాలు వంటివి ముట్టుకోటానికి సమయం పొడిగించండి. వెయిటింగ్ లో పెడితే, కోరిక అధికంగా ఉంటుంది. ప్రియురాలితో అధిక సమయం కేటాయిస్తారు. మీరు మీ పార్టనర్ కు ఏ అంగం ఎవుడు ఇవ్వాలో వివరించండి. అవుడు పరిస్థితి మరింత తేలికవుతుంది. ఆమె స్పందనలు మీకు ఎప్పటికవుడు అవగతం కావాలి.

ఆమెకు భావప్రాప్తి కలుగుతోందంటే చాలు మీరు అంగాన్ని ఉపసంహరించండి. మనసు మళ్ళించండి. మరలా ప్రయత్నించండి. మీ శక్తిని వినియోగించటం నేర్చుకోండి. ఏ భాగం మీద ఎంత ఎనర్జీ పెట్టి పని చేయాలో నేర్చుకోండి. ఒకేసారి సడన్ గా రహస్య అంగాల జోలికి పోకండి. ఆమెతో బాగా సంభాషించండి. ఏ భాగాలు స్పర్శిస్తే ఆనందం అధికమో తెలుసుకోండి. ఇద్దరికి ఆనందం ఒకే స్థాయిలో ఉండేలా ప్రయత్నించండి. నడుము కండరాలు బాగా బలంగా ఉండేలా చూసుకోండి. అవి మీ లైంగిక చర్యలకు సహకరించే కదలికలు మాత్రమే చేయాలి. అవుడే గాఢమైన రతి సాధించే అవకాశం ఉంటుంది. అంగం తేలికగా జారిపోవాలి అందుకుగాను లూబ్రికెంట్లు వాడండి. ఘర్షణ లేకుండా నొప్పి లేకుండా అసౌకర్యం లేకుండా ఒకరి కొకరు సహకరించి లూబ్రికేషన్ చేసుకోండి. కామకేళి ఒక పెద్ద క్రీడ. దీనికి ఇతర క్రీడలవలే ఎంతో శిక్షణ కావాలి. ఈ శిక్షణ మీలో ఒకరికొకరు మంచి అవగాహనతో ఇచ్చుకొని క్రీడను ఆనందించాలి.

ఆమెతో ఈ చేతలు, ఆ మాటలొద్దు!

శృంగార సమయంలో స్త్రీని సుతారంగా తడమాలి. అది చేతలతో అయినా, మాటలతో అయినా అంటున్నారు ఆ శాస్త్రజ్ఞానులు. జ్ఞానులు అంటే..శృంగార శాస్త్రంపై అవగాహనతో పాటు, ఈ విషయాలపై రకరకాల అధ్యయనాలు చేసిన వాళ్లు. అదేనండీ.. సెక్సాలజిస్టులు, సెక్సాలజీ పరిశోధకులు. వీరు ఉమ్మడిగా సాగించిన అధ్యయనం ఒకదాని వివరం ఇది. మూడ్ లో ఉన్నప్పుడు.. మత్తుగా మాట్లాడుకోవాలి.. కానీ, ఆ సమయంలో కొన్ని నిషేధాలున్నాయని అధ్యయనకర్తలు అంటున్నారు. వారు చెబుతున్న దాని ప్రకారం. శృంగార సమయంలో కొన్ని ప్రస్తావన అస్సలు తీసుకురాకూడదు. వాటిల్లో మొదటికి పూర్వ శృంగార సంబంధాల ప్రస్తావన. మీరు మీ పార్టనర్‌తో రసాస్వాధన చేస్తున్నప్పుడెప్పుడూ కూడా మీ పాత అనుభవాలను వివరించడం కానీ, ఆమె కు వేరే పార్టనర్ తో సంబంధాలున్నాయా.. అనే అంశం గురించి ఆరాతీసే ప్రయత్నం కానీ చేయవద్దని అధ్యయనకర్తలు పేర్కొన్నారు. ఈ రెండూ ప్రమాదకరమే.. ఆమె మూడ్ ను పూర్తిగా చెడగొడుతుందని వీరు చెబుతున్నారు. ఇక రసాస్వాధన సమయంలో మహిళల వద్ద ప్రస్తావించకూడని మరో అంశం పోర్నోగ్రఫీ. పోర్నో గ్రఫీ పూర్తిగా కల్పితం. అలాంటి ప్రయోగాలను చేయడం గురించి ఆమె వద్ద ఒత్తిడి చేసినట్టుగా ప్రవర్తించకూడదని సుతారంగా వ్యవహరించాలని అధ్యయనకర్తలు చెబుతున్నారు. మెజారిటీ మహిళలు ఇదే కోరుకుంటున్నారని తెలుస్తుంది. ఆమెకు కష్టం అనిపించే భంగిమల జోలికి వెళ్లకుండా ఉండటం మంచిదని కూడా నిపుణులు హెచ్చరిస్తున్నారు. లేడీ పార్టనర్ వద్దంటే.. వద్దు.. అంతటితో వదిలేయడం మంచిదని, అలా కాకుండా ఫోర్స్ చేస్తే ఆమె మానసికంగా శారీరకంగా హర్ట్ అవుతుందని అధ్యయనంలో తెలింది.

ఇక బెడ్ మీద ప్రస్తావించకూడని మరో అంశం ఇక చాలా.. అనే మాట... శృంగార ప్రక్రియను ముగించాలనే మూడ్ లోకి వచ్చిన మగాడు.. ఇలాంటి ప్రశ్న వేసే అవకాశం ఉందని, ఈ ప్రశ్న పొరపాటున కూడా అడగొద్దని ఈ మాట అపార్థానికి దారి తీయవచ్చని నిపుణులు చెబుతున్నారు నిపుణులు.

క్రైం స్టోరీ

క్షణిక సుఖం కోసం..






మావ సంబంధాలు మనీ బంధాలుగా మారిపోయాయి. తాత్కాలి ఆవేశాలు, తాత్కాలిక సుఖాలు మనిషిని వ్యక్తిత్వంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. తప్పటడుగులకు బదులు తప్పటడుగులు వేయడం,వివాహేతర సంబంధాల తో పచ్చని సంసారాలను బగ్గుపాలు చేసుకోవడం నిత్యం ఏదో ఒక మూలన చూస్తునే ఉన్నాం. కట్టుకున్న వాడన్న కనికరం లేకుండా,భర్తనే కడతేర్చిన భార్యకు సంబంధించిన రియల్ క్రైం స్టోరీల వింటే.. ఇటువంటి భార్య ఎవ్వరికి ఉండకూడదు అనిపిస్తుంది.


దాంపత్య జీవితంలో ఎన్ని కష్టాలున్నా ఒకరిని ఒకరు అర్థం చేసుకొని ముందుకు వెళితేనే ఇద్దరి జీవితాలు బాగుంటాయి. ఎన్ని కష్టాలున్నా దైర్యం చెప్పే భార్య ఉంటే ఎంతటి వాడైనా విజయాన్ని సాధిస్తాడు. కానీ సంసార జీవితంలో ఇద్దరిలో ఏ ఒక్కరు తప్పటడుగు వేసినా అది వారి జీవితాలనే సర్వ నాశనం చేస్తుంది. ముఖ్యంగా స్త్రీ తప్పు చేస్తే.. సంసార జీవితంతో పాటు. పిల్లల జీవితం కూడా ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇప్పుడు అదే తరహాలో ఓ ఆరేళ్ళ బాలుడి జీవితం ప్రశ్నార్థకంగా మారింది. తల్లి చేసిన పనికి ఇప్పుడు ఆ పిల్లడు తండ్రి ప్రేమకు దూరమయ్యాడు. గోరఖ్ పూర్ లోని కెంట్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఓ ఘటన గురించి తెలిస్తే ఎంతటివారైనా షాక్ అవ్వాల్సిందే. ప్రియుడి కోసం కట్టుకున్న భర్తనే కడ తేర్చింది. బాబును కూడా చంపాలనుకున్నారు. కానీ ఆమె మనసు ఒప్పుకోలేదు. ఆ బాబును చంపలేదుదానికి కారణం ఉంది. విచారణలో ఆ విషయం తెలుసుకున్న పోలీసులు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ వార్త వింటే మారుతున్న కాలానికి కొందరు ఆడవాళ్ళూ కూడా మానవత్వాన్ని మర్చిపోతున్నారు అనిపిస్తోంది.

ఇక అసలు కథలోకి వెళితే.. వివేక్ ప్రతాప్ గత ఏడేళ్ల క్రితం సుష్మా సింహ్ అనే యువతిని పెళ్లి చేసుకున్నాడు. వివేక్ చాలా నెమ్మదస్తుడు.. అతను ఒక యాడ్స్ కంపెనీలో ఉద్యోగి. పొద్దున్న వెళితే మళ్లీ రాత్రికి ఇంటికి వచ్చే వాడు. అయితే అతను భార్య వ్యక్తి గత జీవితానికి ఎలాంటి అడ్డంకులు చెప్పలేదు. ఆమె ఎక్కడికి వెళ్లినా ఒక్క ప్రశ్నను కూడా అడిగేవాడు కాదు. వారికి ఒక బాబు కూడా జన్మించాడు. హ్యాపీగా కొనసుతుందనుకున్న వారి ఫ్యామిలిలో సుష్మా ఎవ్వరికి తెలియకుండా పెళ్లి అయిన కొద్దీ రోజులకే.. కామేశ్వర్ అనే ఒకతనితో పరిచయం పెంచుకొని అతనితో అక్రమ సంబంధాన్ని కొనసాగించింది.

ఇలా ఏళ్ళు గడుస్తున్నాయి. కుమారుడికి కూడా ఆరేళ్ళు వచ్చాయి. సుష్మా తన బాయ్ ఫ్రెండ్ ని ఇంటికి పిలిపించుకొని మరి రాసలీల లు సాగించేది. అయితే ఓ రోజు ఎలాగైనా భర్తను వదిలించుకొని కామేశ్వర్‌తో లైఫ్ ని ఎంజాయ్ చేయాలనుకుంది. అందుకు బాయ్ ఫ్రెండ్‌తో కలిసి అతన్ని మట్టుబెట్టాలని స్కెచ్ వేసింది. హత్య చేయడానికి ఓ నలుగురు వ్యక్తులను మాట్లాడుకుంది. ఓ రోజు తెల్లవారుజామున 5 గంటల సమయంలో వివేక్ గాఢ నిద్రలో ఉన్నాడు. అతని కొడుకు కూడా పక్క రూమ్ లో నిద్రపో తున్నాడు.

ఇంతలో సుష్మ వెళ్లి డోర్ తీసింది. బాయ్ ఫ్రెండ్ తో పాటు హంతకులను కూడా ఇంట్లోకి పిలిచింది సుష్మ. వచ్చి రాగానే వాళ్ళు డైరెక్ట్ గా వివేక్ రూమ్ లోకి వెళ్లి అతని కాళ్ళు చేతులు పట్టుకొని నిద్రలో ఉండగానే ఇటుకలతో కొట్టి చంపేశారు. అతను పూర్తిగా మరణించేంత వరకు వదల్లేదు ఆ రాక్షసులు.





పక్క రూమ్‌లో ఉన్న బాబును కూడా చంపాలని అనుకున్నారు. కానీ సుష్మ సడన్ ట్విస్ట్ ఇచ్చింది. అతను నా భర్త కొడుకు కాదు.. మన కొడుకు అని బాయ్ ఫ్రెండ్‌కి చెప్పడంతో వాళ్ళు వివేక్ శవాన్ని తీసుకొని ఓ కారులో వేళ్ళ సాగరు. శవాన్ని ఓ నిర్మానుషమైన ప్రదేశంలో పడేద్దామని అనుకుంటున్నా సమయంలో అనుకోకుండా అటువైపు వచ్చిన పోలీసుల కంటపడ్డారు వారు. దీంతో కారును వదిలి దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. కానీ పోలీసులు ఒకతన్ని పట్టుకోని విచారించడంతో మిగతా వారితో సహా అసలు కథ కూడా బయటపడింది. ఇక బాలుడు ఓ అనాథ ఆశ్రమంలో పోలీసుల సంరక్షణలో పెరుగుతున్నడని తెలుస్తోంది.

ఇలాంటిదే మరో సంఘటన ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకుంది.

క్షణిక సుఖాల కోసం..క్షణికావేశంలో చేసిన తప్పులు.. మొత్తం కుటుంబాన్నే వీధుల పాలు చేసిన ఘటన ఇది. ఓ పసివాన్ని అనాథను చేసింది. తనకల్లు మండలం మండ్లివారిపల్లి సమీపంలో కారులోనే ప్రేయసి మల్లీశ్వరిని అశోక్ హత్య చేయడానికి వారిద్దరి మధ్య వివాహేతర సంబంధమే మూల కారణమని పోలీసుల విచారణలో తేలింది. వివాహేతర బంధం నేపథ్యంలో వేరు కాపురం పెడదామంటూ అశోక్‌పై మల్లీశ్వరి ఒత్తిడి తెచ్చేది. ఇదే చొరవతో అశోక్ ఇచ్చిన డబ్బు కూడా తిరిగివ్వలేదు. దీంతో విసిగిపోయి అశోక్ హత్య చేశాడు.

వివరాల్లోకి వెళితే ...కదిరి ఎన్‌జీవో కాలనీకి చెందిన వివాహిత మల్లీశ్వరితో అదే ప్రాంతానికి చెందిన అశోక్‌కు వివాహేతర బంధం ఏర్పడింది. విషయం మల్లీశ్వరి భర్త కుమార్‌కు తెలిసింది. దీంతో అశోక్, కుమార్ రెండుసార్లు గొడవ పడి, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. కుమార్‌కు భయపడి అశోక్ కుటుంబంతో తిరుపతి వెళ్లి, అక్కడే కారు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వేరు కాపురం పెడితే భర్త, పిల్లలను వదిలేసి వస్తానంటూ మల్లీశ్వరి వేధించడం, ఇచ్చిన డబ్బు తిరిగి ఇవ్వమంటే గొడవకు దిగుతుండటంతో అశోక్ విసి గిపోయాడు. ఆమెను హత మార్చాలని నిర్ణయానికొచ్చాడు. అందులో భాగంగా ఈనెల 29న రాత్ర కారులో తీసుకెళ్లి, మండ్లి వారిపల్లి వద్ద వెంట తెచ్చుకున్న కొడవలితో ఆమె తలపై మోది, హత్య చేశాడు. ఆమె మృతదేహం, కారుతో తనకల్లు పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. దీనిపై పోలీసులు కేసే నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు. నిందితుడు అశోక్‌ను రిమాండ్‌కు తరలించారు. చూశారుగా రెండు ఘటనకు మూలం క్షణిక సుఖం. దానికోసం సాగించిన వివాహేతర బంధం. రెండు చోట్ల పచ్చని సంసారాలు నాశనమయ్యాయి. కుటుంబ పరువు వీధుల పాలైంది.

నిన్నెవరూ ప్రేమించకుండా వున్నట్టయితే, అది తప్పకుండా నీ తప్పే అని తెలుసుకో. -డా.డ్రిడ్జ్

జాతకం

అస్సలు నాజాతకం ఏం బాగోలేదు..నా జతకమే ఇంత... అనే మాటలు మనం చాలా సార్లు చాలా మంది నోటి నుంచి వింటుంటాం. అసలు జాతకం అంటే ఏమిటి? జాతకాన్ని ఎలా నిర్ణయిస్తారు. జాతకాన్ని మార్చుకునే ఛాన్స్ ఉందా జ్యోతిషం ఏమి చెబుతోంది. జ్యోతిషం ద్వారా జాతకం తెలుసుకుని మార్చుకోవచ్చా ? అసలు !జ్యోతిషం అంటే ఏమిటో తెలుసుకోవాలని ఉందా? అయితే మీరు ఇది అతని జాతకం చూసినవుడు మాత్రమే అర్థమౌతుంది. కాలాన్ని బట్టి వచ్చే మార్పులు పాపవుణ్యబలాల్ని సుఖ ఫలంగానూ, దు:ఖ ఫలంగానూ చూపించే పట్టిక గోచారం. జాతకంలో ఉద్యోగం కానీ వివాహం కానీ యోగమున్నా గోచారంలో అనుకూలదశ లేకపోతే అవి వికటించవచ్చు. అలాంటప్పుడు పరిమితుల్లో ప్రవర్తనని ఉంచుకోవటం వుణ్యబలం పెంచుకోవటం అవసరం. అదే ఎలాఉండాలో తెలిపే ఒక మంచి సలహా జ్యోతిషం. అంటే జ్యోతిషం జీవితాన్ని మార్చేది కాదు జీవితాన్ని దిద్దుకునే సూచనలిచ్చేది అని తెలుసుకోవాలి.

పుట్టుకను బట్టి జాతకం

చదవాల్సిందే!

జ్యోతిషం అనగా కాంతిని ఆధారంగా చేసుకొని కాలాన్ని అధ్యయనం చేసే సిద్ధాంత శాస్త్రం. దీంట్లో చాలా విధాల అధ్యయనాలున్నాయి అంటున్నారు జ్యోతిష పండితులు.

వాటిలో హోరా (గ్రహస్థితుల ప్రాధాన్యం కలవి), సాముద్రిక (చేయి మొదలెనవాటి రేఖలు ఈందులో ముఖ్యమైనవి), ఆరూఢ (ఉదాహరణకు ..ఆదాయవ్య యాలు చూసినప్పుడు. వ్యయం ఎక్కువగా ఉన్నట్లైతే ఎలాగూ తప్పని ఖర్చు కనుక ఆ ఖర్చును వుణ్యకార్యాలకు ఖర్చుపెడితే మళ్లీ అది మనకు వుణ్యంరూపంలో ఉపయోగపడి కాపాడుతుంది.

ఆదాయం ఎక్కువగాఉంటే వుణ్యకార్యాలతో పాటు స్థలాలు, ఇంటినిర్మాణాలు మొదలెనవి

	బు ర	రా AL Ne కు Pl	చం
శు గు	Natal Chart		Gk ల
SL	రాశి		(శ)
	HL కే GL	(Ur)	

గవ్వలతో ప్రశ్నకు సమాధానం తీయటం), ప్రశ్న (ఇందులో శకునాలు మొదలెనవి ప్రధానం) మొదలెనవి.

గోచారం అంటే ప్రస్తుత గ్రహస్తితిని బట్టి వ్యక్తి యొక్క రాశిఫలం. జాతకచక్రంలో వ్యక్తి పుట్టిన ప్రథమ భాగాన్ని లగ్నంగా తీసుకుంటారు. చంద్రుడున్న నక్షత్రాన్ని ఆ వ్యక్తి జన్మ నక్షత్రంగానూ మరియు ఆ చంద్రుడున్న రాశిని ఆ వ్యక్తి రాశిగానూ చెవుతారు. ఉదాహరణ కు.-సెప్టెంబర్ 25, 2014. రోజున సూర్యోదయానికి సుమారు (6గంకి) పుట్టినవ్యక్తి ఐతే.... ఆ సమయానికి చంద్రుడున్న హస్త నక్షత్రం... ఆవ్యక్తి జన్మ నక్షత్రం, అలాగే చంద్రుడున్న రాశి కన్య ..ఆవ్యక్తి రాశి అవుతుంది. ఆ సమయంలో ఉదయిస్తున్న రాశి లగ్నం అవుతుంది.

ఈ లగ్నాన్ని అనుసరించి జీవితంలోని స్వభావ, రోగ, వృత్తి, వివాహ, సంతాన, ప్రమాద మొదలెన అంశాలు నిర్ణయిస్తారు.

గోచారానికి జాతకంతో ఉన్న సంబంధం ఒక వ్యక్తికి ఈ అంశాలకి సంబంధించిన వూర్తి సమాచారం.. కొనే ప్రయత్నం చేయటం మంచిది.

ఇకముందు రాబోయే ఫలితాలను జాతకాదులలోని యోగావయోగాలతో పోల్చి చూసుకోవటంద్వారా కాలాన్ని జీవితాన్ని సద్వినియోగంచేసుకోవాలి.

